teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 187 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 3 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## గ్రామ సభలు విధిగా నిర్వహించాలి

**ఉపాధి హామీ పనులపై మంత్రి సీతక్క సమీక్షా.. అయిదు మాసాల్లో చేయాల్సిన పనులపై దిశా నిర్దేశం**



హైదరాబాద్, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో గ్రామ సభలు విధిగా నిర్వహించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై డీఆర్డీఓలతో సచివాలయంలో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన పనులపై మంత్రి సీతక్క మార్గ నిర్దేశం చేశారు. వచ్చే అయిదు మాసాల్లో చేయాల్సిన

మిగతా 2 లో

## రాష్ట్రంలో ఈ నెల 6 నుండి ఒంటి పూట బడులు..?

**కులగుణన నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం..?**

**ఈ సర్వేలో పాల్గొననున్న సుమారు 37 వేల టీచర్లు**





తెలంగాణ బ్యూరో, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): సాధారణంగా వేసవి ప్రారంభంలో ఒక్కపూట స్కూళ్లను నిర్వహిస్తారనే విషయం తెలిసిందే. అయితే తెలంగాణలో నవంబర్ 6వ తేదీ నుంచి స్కూళ్లు ఒక్కపూటే పనిచేయనున్నాయంటూ విశ్వసనియా సమాచారం. నవంబర్‌లో ఒక్కపూట ఏంటని ఆలోచిస్తున్నారు కదూ..! అయితే తెలంగాణలో చేపట్టనున్న కులగుణన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంన్నట్లు సమాచారం. ఈ నెల 6వ తేదీ నుంచి తెలంగాణలో కులగణన ప్రారంభంకానుంది. ఇందుకుగాను

మిగతా 2 లో




# డిసెంబర్లో సర్పంచ్ ఎన్నికలు

**సంక్రాతికి కొలువుదీరనున్న కొత్త పాలక వర్గాలు**

**స్థానిక ఎన్నికలపై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు**



స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ డిసెంబర్ లో సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని వచ్చే సంక్రాతి నాటికి కొత్త పాలక వర్గాలు కొలువుదీరుతాయని అన్నారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన మంత్రి, తెలంగాణలో సీఎం మార్పు అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు.

తెలంగాణ బ్యూరో, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): తమ ప్రభుత్వానికి ఇంకా నాలుగేండ్ల ఒక నెల పీరియడ్ ఉందని అప్పటి వరుక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డినే కొనసాగుతారన్నారు. కాంగ్రెస్ రెండవ సారి అధికారంలోకి వచ్చాక సీఎం ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి ప్రతిపక్షాలు

మిగతా 2 లో

## ఈ నెల 5న ఆటో డ్రైవర్ల మహాధర్నా

**మహా ధర్నాను జరిపి తీరుతాం.. ఆటో జేఏసీ స్పష్టం**



తెలంగాణ బ్యూరో, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టిన ఈ నెల 5న ఇందిరాపార్క్ వద్ద జరిగే చలో హైదరాబాద్ మహా ధర్నాను జరిపి తీరుతామని తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ స్పష్టం చేసింది. ధర్నాకు ఆటంకం కలిగించడానికి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా వెనుకడుగు వేయకుండా డ్రైవర్లంతా

మిగతా 2 లో



## మెట్రో కొత్త మార్గాల పనులకు పరిపాలన అనుమతులు

**ఐదు మార్గాల్లో ప్రారంభం కానున్న మెట్రో పనులు**

హైదరాబాద్, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): మెట్రో రైలు కొత్త మార్గాల పనులకు పరిపాలన అనుమతి లభించింది. ఐదు మార్గాల్లో మెట్రో రెండో దశ పనులు ప్రారంభం కానున్నాయి. కారిడార్ 4లో

మిగతా 2 లో



## కొత్త వీసీలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు


**ప్రస్తుత యూనివర్సిటీల పరిస్థితిపై అధ్యయనం చేపట్టాలి**

హైదరాబాద్, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): కొంత కాలంగా యూనివర్సిటీలపై నమ్మకం తగ్గుతోందని, కొత్త వీసీలంతా యూనివర్సిటీలపైన తిరిగి నమ్మకం కలిగించేలా పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఇటీవల

మిగతా 2 లో

## శీతాకాల సమావేశాలకు సిద్ధమవుతున్న కేంద్రం

**నవంబర్ 25న ప్రారంభం కానున్న సమావేశాలు**



## రాష్ట్రంలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయ్

**ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు..!**

**హక్కులనడిగితే బెదిరింపులు.. పోరాడితే సస్పెన్షన్లు**

**కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆరోపిస్తూ.. ఆగ్రహం వ్యక్తం**



పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని విమర్శించారు.

హైదరాబాద్, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని, పోరాడితే సస్పెన్షన్లు చేస్తారని మండిపడ్డారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని చెప్పారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజాస్వామిక

మిగతా 2 లో



## ఓటర్ల తుది జాబితాపై ఈసీ స్పష్టత

**తెలంగాణలో మొత్తం ఓటర్లు సంఖ్య 3,34,26,323**

**కొత్త ఓటర్లు నమోదు చేసుకున్న వారి సంఖ్య 8 లక్షలు**

హైదరాబాద్, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): ఓటర్ల తుది జాబితా పై తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. ఈ మేరకు శనివారం ప్రకటన

మిగతా 2 లో



## శైవ క్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు

**టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి**

తెలంగాణ బ్యూరో, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): టీజీఎస్‌ఆర్టీసీ పవిత్ర కార్తీక మాసంలో ప్రసిద్ధ శైవ క్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. శ్రీశైలం, వేములవాడ, ధర్మపురి, కీసరగుట్ట, తదితర దేవాలయాలకు హైదరాబాద్ నుంచి స్పెషల్ బస్సులను

మిగతా 2 లో

## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కోసం యాప్ తయారీ పూర్తి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిట్ చాట్‌లో వెల్లడి**

**4ఏళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం**




హైదరాబాద్, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కోసం తయారు చేసిన యాప్ పూర్తి అయ్యిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిట్ చాట్‌లో చెప్పారు. ఫస్ట్ ఫేజ్‌లో నాలుగున్నర లక్షల ఇండ్ల పంపిణీ చేయనున్నామన్నారు. మరో 4ఏళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను

మిగతా 2 లో




## రాష్ట్ర పండుగగా యాదవులు సదర్ సమ్మేళనం

**ఈ మేరకు స్టేట్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ**

తెలంగాణ బ్యూరో, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): యాదవులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. యాదవులు ఘనంగా జరుపుకునే సదర్ సమ్మేళనాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించింది. ఈ మేరకు శనివారం స్టేట్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర పండుగగా సదర్ సమ్మేళనాన్ని ప్రతి ఏడాది

మిగతా 2 లో

# డిసెంబర్లో సర్పంచ్ ఎన్నికలు







**మొదటి పేజీ తరువాయి**
అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక యాప్ సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు. లదారుల ఎంపికలో ఈ ప్రత్యేక యాప్ దే కీలకపాత్ర అని అందుకే ఇంత సమయం పట్టిందన్నారు. ఆధార్‌తో సహా అన్నివివరాలు యాప్ లో పొందుపరుస్తామని తెలిపారు. ఈనెల 5,6 తేదీల నుంచి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. 15 రోజుల్లో గ్రామ కమిటీల ద్వారా ఎంపిక పూర్తి చేసి ఆ వెంటనే లబ్ధిదారుల జాబితాలను ఖరారు చేస్తామన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. లబ్ధిదారులను ఇందిరమ్మ కమిటీలే ఫైనల్ చేస్తాయని, స్మార్ట్ కార్డుల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదన్నారు. నిరుపేదలకు తొలి ప్రాధాన్యత ఇస్తామని, పేదరికమే ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ఇంట్లోని మహిళల పేరుతోనే ఈ ఇండ్లు మంజూరు చేయబోతున్నట్లు తెలిపారు. 4 రాష్ట్రాలలోని ఇండ్ల నిర్మాణానికి సంబంధించి వివరాలు సేకరించి ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి డిజైన్లు ఉండవని మంత్రి చెప్పారు. లబ్ధిదారుల ఇష్టం మేరకు ఇల్లు నిర్మించుకోవచ్చని స్పష్టం చేశారు. 4 దశల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని నిర్మాణ దశల వారీగా లబ్ధిదారులకు చెల్లింపులు చేస్తామన్నారు. పునాదికి లక్ష, గోడలకు లక్షా 25వేలు, శ్లాబ్‌కు లక్షన్నర ఇల్లు పూర్తయ్యాక మరో లక్ష రూపాయల చొప్పున లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు మిగతా మొత్తాన్ని రాష్ట్రమే భరిస్తుందన్నారు. రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇండ్లు నిర్మించబోతున్నామని ప్రతి నియోజకవర్గంలో కనీసం 3,500 ఇండ్లు నిర్మించేలా చూస్తామన్నారు. ప్రభుత్వం తరపున 5 లక్షల సాయం ఇస్తామని లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితిని బట్టి ఇంకా కట్టుకోవచ్చన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన సుమారు 600-800 ఇండ్ల నిర్మాణానికి కూడా సహకరిస్తామన్నారు. ఇండ్ల స్థలాలు లేని వారికి 2వ దశలో ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామని మంత్రి తెలిపారు. నందనవనం, మంకాల్ ఇండ్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 75 నుంచి 80 గజాల స్థలాన్ని సమకూర్చి ఇస్తామన్నారు. ఎక్కడైనా కొత్తగా ఇందిరమ్మ కాలనీలు ఏర్పడితే విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ తదితర ఎక్కడైనా కొత్తగా ఇందిరమ్మ కాలనీలు ఏర్పడితే కరెంట్, రోడ్లు, డ్రైనేజ్ తదితర మౌళిక వసతులను ప్రభుత్వంమే సమకూరుస్తుందన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని ఇండ్ల నిర్మాణం విషయంలో కేంద్రం ఎంతిచ్చినా తీసుకుంటామన్నారు. ఏమీ ఇవ్వకపోయినా ఇండ్లను నిర్మించి పూర్తి చేస్తామన్నారు. ఎలాంటి బేషజాలకు పోవడం లేదని, మాకు ఇగోలు లేవన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ధనిక రాష్ట్రమని చెప్పి కేంద్రాన్ని ఇండ్లు అడగలేదన్నారు.

## శైవ క్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు

**మొదటి పేజీ తరువాయి**
నడుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ పనితీరు, కార్తీకమాసం ఛాలెంజ్, శబరిమల ఆపరేషన్స్, మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు పథకం, తదితర అంశాలపై హైదరాబాద్ బస్ భవన్ నుంచి శనివారం వర్చ్‌వల్‌గా ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ నిర్వహించారు. ఆర్టీసీకి కార్తీక మాసం, శబరిమల ఆపరేషన్స్ ఎంతో కీలకమని, భక్తులకు అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఆది, సోమవారాలు శైవక్షేత్రాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ నెల 15న కార్తీక పౌర్ణమి నేపథ్యంలో తమిళనాడులోని అరుణాచలానికి ప్రత్యేక ప్యాకేజీని అందిస్తున్నామని తెలిపారు. అలాగే, ఆంధ్రప్రదేశ్ లోని పంచారామాలకు ప్రతి సోమవారం ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు వివరించారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను https://tgsrtcbus.in వెబ్‌సైట్‌లో చేసుకోవాలన్నారు. మరిన్నీ వివరాలకు ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలని సూచించారు.

**బస్ ఆన్ కాంట్రాక్ట్(బీవోసీ) చార్జీలు తగ్గింపు**
అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించినట్లు సజ్జనర్ తెలిపారు. పల్లె వెలుగు కిలోమీటర్‌కు రూ.11, ఎక్స్ ప్రెస్ రూ.7, డిలక్స్ రూ.8, సూపర్ లగ్జరీ రూ.6, రాజధాని రూ.7 మేర తగ్గించినట్లు పేర్కొన్నారు. శబరిమలకు, శుభముహూర్తాలకు అద్దెకు ఆర్టీసీ బస్సులను బుకింగ్ చేసుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కోసం యాప్ తయారీ పూర్తి

**మొదటి పేజీ తరువాయి**
మంజూరు చేస్తామన్నారు. నవంబర్ 6 లేదా 7 నుంచి లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని మంత్రి తెలిపారు. నవంబర్ 20లోపే అర్హులైన లబ్దిదారుల ఫైనల్ లిస్ట్ ఎంపిక అవుతుందని ఆయన అన్నారు.
నవంబర్ 25 నుంచి గ్రౌండ్ లోకి వెళ్లి పనులు ప్రారంభమైయ్యేలా ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన అన్నారు. కోర్ అర్బన్ తప్పా సాధ్యమైనంత వరకు లబ్ధిదారుల చేత ఇండ్ల కట్టడాలు ఉంటాయన్నారు. వారికి నాలుగు విడతల్లో రూ.5లక్షల నిధులు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఉన్నవాళ్లకు రూ.5లక్షలు, లేని వాళ్లకు 75 గజాల జాగలో ఇందిరమ్మ ఇట్లు కట్టిస్తామని ఆయన అన్నారు. హౌసింగ్ డిపార్ట్మెంట్ పూర్తిగా కూలిపోయిందని ఇప్పుడు మళ్లీ పునరుద్ధరణ చేస్తున్నామని ఆయన తెలిపారు. హౌసింగ్ డిపార్ట్మెంట్ లలో సిబ్బంది కొరత ఉంది. గ్రామ సభలు పెట్టి పెద్దల్లో బహుపేదలకు మొదటి దశ ఇండ్ల పంపిణీ చేస్తామన అన్నారు రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి. రాజకీయ ప్రమేయం లేకుండా ఇండ్ల పంపిణీ ఉంటుంది. పార్టీలతో సంబంధం లేకుండా నిజమైన పేదలకు న్యాయం చేస్తాం. ఇందిరమ్మ కమిటీ అయినా, ఎమ్మెల్యే అయినా లబ్ధిదారుని ఎంపిక ఎమ్మార్వో నిర్ధారణ చేయాల్సిందే అని ఆయన వివరించారు.

## రాష్ట్ర పండుగగా యాదవులు సదర్ సమ్మేళనం

**మొదటి పేజీ తరువాయి**
నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

**సదర్ సమ్మేళనం ట్రాఫిక్ ఆంక్షలు.**
కాగా, ప్రతి ఏటా హైదరాబాద్ నగరంలో యాదవులు సదర్ సమ్మేళనం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు. శనివారం నిర్వహించే సదర్ సమ్మేళనంలో పాల్గొనేందుకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి పేరొందిన దున్నపోతులు నగరానికి చేరకున్నాయి. హర్యానాకు చెందిన ఏడడుగులకు పైగా ఎత్తు, 14 అడుగుల పొడవు, 3 వేల కిలోల బరువుతో ఉండే 'గోలు 2' అనే దున్నపోతు అందరి దృష్టిని ఆకర్షించేందుకు సిద్ధమైంది. తెలుగు రాష్ట్రాల్లోని దున్నరాజులు కూడా సదర్‌లో తమ విన్యాసాలను చూపనున్నాయి. సదర్ సమ్మేళనం దృష్ట్యా నారాయణగూడ వైఎంసీఏ కూడలిలో ఆంక్షలు విధించారు. శనివారం రాత్రి 7 గంటల నుంచి ఆదివారం తెల్లవారుజాము 3 గంటల వరకు ఆంక్షలు కొనసాగనున్నాయి. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని నగర పోలీసులు సూచించారు.

## రాష్ట్రంలో ఈ నెల 6 నుండి ఒంటి పూట బడులు..?

**మొదటి పేజీ తరువాయి**
ప్రభుత్వం 36 వేల 559 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లను, 3 వేల 414 ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్లు మరో 8 వేల మంది ఇతర సిబ్బందిని ఉపయోగించుకోనున్నారు. ఈ నేపథ్యంలోనే సర్వే పూర్తయ్యే వరకు ప్రైమరీ స్కూళ్లు ఒక్కపూటనే నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు ఉపాధ్యాయులు స్కూళ్లలో పనిచేయాలి. తర్వాత కులగణనకు ఇంటింటికి వెళ్లాల్సి ఉంటుంది. అయితే ఇందులో కేవలం ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే ఉన్నాయా.? ప్రైవేట్ పాఠశాలలకు కూడా వర్తిస్తుందా అన్నది తెలియాల్సి ఉంది. ఇక కులగణ విషయానికొస్తే ప్రతి 150 ఇళ్లకు ఒక పర్యవేక్షణ అధికారితో పాటు కులగణన అధికారులను ప్రభుత్వం నియమించింది. ఇందులో భాగంగా కుటుంబ సభ్యుల నుంచి 50 ప్రశ్నల ద్వారా డేటా సేకరించనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా సర్వే కిట్లను రూపొందించారు. కులగణన సకలజనుల సర్వేలాగా ఉండదని అధికారులు తెలిపారు. అయితే కులగణనపై బీఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. దీనికి ఎలాంటి చట్టబద్ధత లేదని అంటున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న ఆలోచన కాంగ్రెస్ సర్కార్‌కు లేదు కాబట్టి ఇలా ప్రజాభిప్రాయణ సేకరణ చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇక కుల సంఘాలు కూడా కులగణన, బీసీ కమిషన్‌పై పెదవి విరుస్తున్నాయి. లెక్కలు పక్కాగా రాకపోతే ఊరుకునేదని హెచ్చరిస్తున్నారు.
కాగా.. కులగణనకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల ఆరో తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే కులగణనకు ప్రాథమికోన్నత, హైస్కూల్లలో పనిచేస్తున్న టీచర్లను మినహాయిస్తూ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.

## కొత్త వీసీలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

**మొదటి పేజీ తరువాయి**
యూనివర్సిటీలకు పలు నియమితులైన నూతన వైస్ ఛాన్సలర్లు శనివారం జూబ్లీహిల్స్ లోని సీఎం క్యాంప్ ఆఫీస్ లో ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. వీసీలతో పాటు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి హాజరైన ఈ సమావేశంలో నూతన వీసీలకు సీఎం దిశానిర్దేశం చేశారు. యూనివర్సిటీ ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేసి చర్యలు మొదలు పెట్టాలని సీఎం సూచించారు. వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలన్నారు. అవసరమైతే కన్సల్టెన్సీలను ఏర్పాటు చేసుకొని నివేదిక తయారు చేసుకోవాలన్నారు సూచించారు. వైస్ ఛాన్సలర్లకు ఎవరి ప్రభావితంతో పోస్ట్ లు ఇవ్వలేదని మెరిట్, సామాజిక సమీకరణాల ఆధారంగా వైస్ ఛాన్సలర్లను ఎంపిక చేశామన్నారు. బాగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. తప్పు జరిగితే ఆశ్చర్యపడేలా కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మంచి పని చేయడానికి వైస్ ఛాన్సలర్లకి స్వేచ్ఛ ఉంటుందని అందుకోసం ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. యూనివర్సిటీ లను 100 శాతం ప్రక్షాళన చేయాలన్నారు. గతంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లను విద్యార్థులు యేళ్ల తరబడి గుర్తు పెట్టుకునేవాళ్లు కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. యూనివర్సిటీల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపైన దృష్టి సారించాలని వీసీలకు సూచించారు. విద్యార్థులను గమనించి కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు.

## అనవసర హామీలతో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలోకి వెళ్తుంది

**బడ్జెట్ ఆధారంగా మాత్రమే హామీలు ఇవ్వాలి**

**ఎన్నికల హామీలపై మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధమైన హామీలు ఇవ్వబోమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రకటన చేశారు. బడ్జెట్ ఆధారంగా మాత్రమే హామీలు ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. లేకపోతే రాష్ట్రం ఆర్థిక సంక్షోభానికి లోనవుతుందని హెచ్చరించారు. ఖర్గే విలేకరులతో మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో 5, 6, 10, 20 వంటి ఎలాంటి హామీలను ఇవ్వడం లేదు. బడ్జెట్ ఆధారంగా మాత్రమే హామీలు ఇవ్వాలి. ప్రణాళిక లేకుండా ప్రగతి సాధించడం కష్టం. ఇలాటి పరిస్థితుల్లో ఇవ్వబోయే హామీలు నెరవేర్చలేకపోతే, భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం ఉంటుంది. రోడ్ల నిర్మాణానికి కూడా నిధుల పొంది ఉంటే, ప్రజలు ప్రభుత్వంపై అసంతృప్తిగా ఉంటారు. ప్రభుత్వానికి విఫలత రాకుండా చూసుకోవాలి' అన్నారు.
అయితే ఎన్నికల సమయంలో ప్రజలను ఆకట్టేందుకు కాంగ్రెస్ పార్టీ పలు హామీలను ఇస్తోంది. కర్ణాటకలో ఐదు గ్యారంటీలతో, తెలంగాణలో ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ, ఇప్పుడు అందించిన ఉచిత పథకాల అమలుకు విఫలమవుతోందని విమర్శలు వస్తున్నాయి. కర్ణాటకలో ఉచిత బస్సు పథకం ప్రారంభమైన నెల రోజుల్లోనే నిలిపివేయడానికి సిద్ధమవుతోందని సమాచారం. తెలంగాణలో ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చడంలో నిస్పృహగా ఉన్న కాంగ్రెస్‌పై విపక్షాలు కఠినమైన విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీలపై వెనకడుగు వేస్తున్నట్లు భావిస్తున్నారు.

## గ్రామ సభలు విధిగా నిర్వహించాలి



**మొదటి పేజీ తరువాయి**
పనులపై సమీక్ష చేశారు. నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని, మార్చి లోపు ఉపాధి హామీ పనుల కోసం రూ. 1372 కోట్ల నిధులు ఖర్చు చేయాలని ఆదేశించారు. మహిళలకు ఉపాధి భరోసా, పంట పొలాలకు బాటలు, పండ్ల తోటల పెంపకం, ఇంకుడు గుంతలు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛ భారత్ మిషన్ కోసం ఉపాధి నిధులు వెచ్చించేలా క్షేత్రస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలిచ్చారు. అదేవిధంగా గ్రామ సభల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలన్నారు. గ్రామస్తులు అభిప్రాయాలకు అనుగుణంగా ఉపాధి పనులను చేపట్టాలన్నారు. ప్రతి ఇంట్లో టాయిలెట్ ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. చెక్ డ్యామ్‌ల నిర్మాణం, పంట కాలువల్లో పూడికతీత పనుల్లో వేగం పెంచాలని తెలిపారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరా మహిళా శక్తి ముఖ్య ఉద్దేశమన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతం చేయాలని, ప్రతి మహిళను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలన్నారు. డిసెంబర్ మొదటి వారంలో మహిళా శక్తి వారోత్సవాలు నిర్వహిస్తామని, బ్యాంకుల నుంచి వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు ఇప్పించేలా ప్రత్యేక డ్రైవ్ చేపడతామని సీతక్క వెల్లడించారు.

## ఈ నెల 5న ఆటో డ్రైవర్ల మహాధర్నా

**మొదటి పేజీ తరువాయి**
తరలిరావాలని పిలుపునిచ్చింది. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలకు కాంగ్రెస్ పార్టీయే కారణమని ఆరోపించారు. అన్ని వాహన సంఘాలతో కలిపి మహాధర్నా విజయవంతం చేస్తామని తెలిపారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కారు ఆంక్షల పేరుతో వేధించడం సరి కాదని పేర్కొన్నారు.

## మెట్రో కొత్త మార్గాల పనులకు పరిపాలన అనుమతులు



**మొదటి పేజీ తరువాయి**
నాగోల్ - శంషాబాద్, కారిడార్ 5లో రాయదుర్గం - కోకాపేట, కారిడార్ 6లో ఓల్డ్ సిటీ ఎంజీబిఎస్ - చాంద్రాయణగుట్ట, కారిడార్ 7లో మియపూర్ - పఠాన్ చెరు, కారిడార్ 8లో ఎల్బీ నగర్ - హయత్ నగర్, కారిడార్ 9లో ఎయిర్ పోర్టు - ఫోర్త్ సిటీ రానున్నాయి. మొత్తం నాలుగు కారిడార్లు 76.4 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుగనుంది. ఎయిర్ పోర్టు నుంచి ఫోర్త్ సిటీకి 40 కిలోమీటర్లు మొత్తం ఐదు కారిడార్లు 116.4కిలోమీటర్ల కొత్త మెట్రో మార్గాల నిర్మాణం జరుగనుంది. రెండో దఫా మెట్రో నిర్మాణానికి 24,269కోట్ల రూపాయల అంచనాలకు ప్రభుత్వ అనుమతి ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం 7333 (30%), కేంద్రం 4230 కోట్లు (18%), 11693 (48%)కోట్లు అప్పు, 1033 కోట్లు (4%) ప్రైవేట్ సంస్థలు తీసుకురావాలని నిర్ణయించారు. హైదరాబాద్‌లో రెండో దశ మెట్రో రైలును నాలుగేళ్లలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. తొలుత రాష్ట్ర ప్రభుత్వం ఆరు కారిడార్లలో మొత్తం 116.4 కిలోమీటర్ల మేర మెట్రో లైన్‌ను నిర్మించాలని భావించింది. ఇప్పటి వరకు ఐదు కారిడార్‌లకు సంబంధించిన డీపీఆర్ సిద్ధమైంది. మొదటి దశలో గత ప్రభుత్వాలు రూ.22,000 కోట్లతో పీపీపీ మోడల్‌లో మూడు కారిడార్లలో 69 కిలోమీటర్ల మేర మెట్రో నెట్‌వర్క్‌ను నిర్మించాయి. ప్రస్తుతం రోజూ దాదాపు 5 లక్షల మంది ప్రయాణికులు మెట్రోను వినియోగిస్తున్నారు. రెండో దశ పూర్తయితే రోజుకు 8 లక్షల మంది ప్రయాణికులు అదనంగా చేరుకోవచ్చని అంచనా.

## ఓటర్ల తుది జాబితాపై ఈసీ స్పష్టత

**మొదటి పేజీ తరువాయి**
విడుదల చేశారు. గత నెల 29న ఓటర్ల డ్రాఫ్ట్ జాబితాను ప్రకటించినట్లు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో 3,34,26,323 మంది ఓటర్లు ఉన్నారని స్పష్టం చేశారు. 8 లక్షల కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నారు. 4.14 లక్షల ఓటర్లను తొలగించాము. యువ ఓటర్లు 4,73,838 మంది నమోదు చేసుకున్నారని వెల్లడించారు. మొత్తం తెలంగాణలో 551 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,907 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. ఓటర్ జాబిత పై అభ్యంతరాలను ఈనెల 28 వరకు స్వీకరిస్తామని అన్నారు. జనవరి 6న ఓటర్ల తుది జాబితాను ప్రకటిస్తామని వెల్లడించారు. ఈనెల 9,10 తేదీల్లో ఓటర్ల నమోదు స్పెషల్ క్యాంపెన్ నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. బీఎల్‌ఓలు ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ స్టేషన్‌లలో అందుబాటులో ఉండాలని సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీలకు ఓటు హక్కు లేదని చెప్పారు.

## రాష్ట్రంలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయ్



**మొదటి పేజీ తరువాయి**
తెలంగాణ పునరుద్దరణకై పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కి పైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా పోరాడి సాధించుకొని పదేళ్లు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయి..

**ప్రజాస్వామిక తెలంగాణలో..**
మళ్లీ ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెలంగాణ తెల్లవారే రోజులొచ్చాయి.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు

**హక్కులను అడిగితే బెదిరింపులు..**
పోరాడితే సస్పెన్షన్లు ఇది నియంతృత్వ రాజ్యం నిర్బంధాన్ని నిర్మిస్తున్న ప్రభుత్వం..
పోరాటం తెలంగాణకు కొత్తకాదు..ఈ మట్టి పొత్తిళ్ళలో పోరాటం ఉన్నది..
ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తాం.. ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్దరణకై పోరాడుతాం అని తెలిపారు.

## శీతాకాల సమావేశాలకు సిద్ధమవుతున్న కేంద్రం



న్యూ ఢిల్లీ, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. నవంబర్ 25, 2024 నుంచి డిసెంబర్ 20, 2024 వరకూ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలిసింది. వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రతిపాదనపై ఈ శీతాకాల సమావేశాల్లో కీలకంగా చర్చించనున్నారు. వక్ఫ్ సవరణ బిల్లు 2024కు కూడా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోద ముద్ర పడే అవకాశం ఉంది. వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదన, వక్ఫ్ సవరణ బిల్లు ప్రధానంగా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ రెండు అంశాల చుట్టూనే వాడీవేడిగా సాగనున్నాయి. వన్ నేషన్ - వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం 18 రాజ్యాంగ సవరణలను ఈ హైలెవల్ కమిటీ సిఫార్సు చేసింది. కాగా, వన్ నేషన్-వన్ ఎలక్షన్‌ను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పార్లమెంట్‌లో బిల్లును అడ్డుకుంటామని 15 విపక్ష పార్టీలు ఇప్పటికే హెచ్చరించాయి. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ అంటే దేశంలోని ఓటర్లు అందరూ లోక్ సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒకేసారి ఓటు హక్కును వినియోగించుకోవడం. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఒకే సమయంలో కాకపోయినా ఒకే ఏడాదిలో ప్రజలు ఓటేస్తారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# 2025 యుగంతమా....

మరో రెండు నెలల్లో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకబోతున్నామని ప్రపంచమంతా ఎదురుచూస్తుంటే.. రాబోయే ఏడాది భయంకరంగా ఉండబోతుందని జోస్యాలు చెబుతున్నాయ్. ఇవి, అలాంటి ఇలాంటి జోస్యాలు కాదు. ప్రపంచానికి జోస్యం పవరేంటో చెప్పిన బాబా వంగా, నోస్ట్రడమస్ ఊహించిన విషయాలు. ఖండాలను మసిచేసే యుద్ధాలు, భూమిని ముంచేసే ప్రకృతి విలయం, ఏలియన్స్‌తో సంబంధం, కొత్త శక్తిని కనుక్కోవడం.. ఇలా, 2025 సంవత్సరం మానవ చరిత్రలో సంచలన మార్పులను చూస్తుందట! యుగాంతానికి 2025 ఎంట్రీ పాయింట్ అవుతుందట50 ఏళ్ల క్రితమే భవిష్యత్తును ఊహించిన బాబా వంగ.. 450 ఏళ్లకు ముందే ప్రపంచ గమనాన్ని రాసిన నోస్ట్రడమస్.. ఇద్దరి కాలాలు వేరు, ఇద్దరు చెప్పిన అంచనాలూ వేరే? అయితే, 2025 గురించి మాత్రం ఈ ఇద్దరూ ఒకే విధంగా ఊహించారు. రాబోయే విలయం గురించి దాదాపు ఒకే అభిప్రాయాలు వెల్లడించారు. ఇదే ఇప్పుడు ప్రపంచాన్ని కలవరానికి గురిచేస్తోంది. “ఇలాంటి జోస్యాలు మాములేలే” అని కొట్టిపారేయడానికి వీలు లేకుండా.. గతంలో వీళ్లు చెప్పిన చాలా విషయాలు కళ్లముందు నిజమై కనిపించాయి. అందుకే, వీళ్ల అంచనాలు కొత్త భయాలకు కారణం అవుతోంది. 2025 ఘోర కలిని చూపిస్తుందనే కంగారు పుడుతోంది. మానవులతో గ్రహాంతరవాసుల పరిచయం నుండి రష్యా అధ్యక్షుడి పుతిన్ ప్రపంచాన్ని ఏలతాడనీ.. మనిషి రహస్యమైన ఒక కొత్త ఎనర్జీని కనిపెడతాడని ఇందులో ఉన్నాయి. భారీ షాక్ ఇచ్చే విషయం ఏంటంటే.. బాబా వంగ, నోస్ట్రాడమస్.. ఇద్దరి ఊహల ప్రకారం, 2025లో యూరప్‌లో భయంకరైన యుద్ధం జరుగుతుంది. ఇది చాలా విధ్వంసానికి కారణం అవుతుందని ఈ జోస్యులు అంచనా వేశారు.బాబా వంగ బతికున్న కాలంలో రచయిత వాలెంటిన్ సిడోరోవ్‌కి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పుతిన్ ‘కీర్తి’ గురించి చెప్పింది. అతన్ని తాకడం ఎవరి వల్లా కాదని చెప్పింది. ఆమే మాటల్లోనే వింటే.. ‘అన్నీ మంచులాగా కరిగిపోతాయి, ఒక్కటి మాత్రమే ఎవ్వరూ తాకలేరు- అది వ్లాదిమిర్ కీర్తి. రష్యా కీర్తి. అన్నింటినీ రష్యా తన మార్గం నుండి అడ్డు తొలగిస్తుంది. అది ఒక్కటే నిలబడుతుంది. చివరికి, ప్రపంచానికి ప్రభువు అవుతుంది’. ఇదీ, బాబా వంగ చెప్పిన జోస్యం. దీన్ని బట్టి, పుతిన్ నాయకత్వంలో రష్యా.. భవిష్యత్తులో ఎన్ని సవాళ్లు ఎదుర్కున్నప్పటికీ? ప్రపంచ ఆధిపత్య శక్తిగా అవతరిస్తుందని అనుమానం వస్తుంది. అలాగే, ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై నోస్ట్రడమస్ అంచనా ప్రకారం.. ఈ రెండు దేశాల మధ్య ఈ యుద్ధం ముగిసి, రెండో సారి యుద్ధం జరుగుతుందనీ.. 2025లో జరిగే ఈ యుద్ధం అత్యంత భయంకరంగా ఉంటుందని అంచనా వేశాడు. వీళ్లద్దరూ చెప్పిన జోస్యంలో నిజం ఎంతనేది అటుంచితే.. ప్రస్తుతం, అమెరికా, రష్యాల మధ్య ఆధిపత్య పోరు పీక్స్‌లో ఉంది. సెప్టెంబర్ 12న పుతిన్ చేసిన ప్రకటన ప్రకారం, పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్‌కు ఇచ్చిన ఆయుధాలు రష్యా లోపల ప్రయోగిస్తే అది భయానక యుద్ధానికి దారి తీస్తుందని చెప్పారు. దానికి నాటో దేశాలు, అమెరికా, యూరప్ కంట్రీలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని గట్టి వార్నింగ్ ఇచ్చారు.ఇక, ఐరోపాలో యుద్ధం గురించి బాబా వంగ అంచనాతో పాటు, 2043 నాటికి యూరప్ ముస్లింల పాలనలోకి వస్తుందని.. 2076 నాటికి ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం తిరిగి వస్తుందని అంచనా వేశారు. అంటే, కమ్యూనిస్ట్ కంట్రీలుగా ఉన్న రష్యా, చైనాలు ప్రపంచాన్ని ఏలతాయనే అనుమానాలకు ఇది బలం చేకూరుస్తుంది. బాబా వంగ, 2025లో ఐరోపాలో క్రూరమైన యుద్ధాలు జరుగుతాయని హెచ్చరించింది. ఇదే విషయాన్ని, నోస్ట్రడమస్‌గా పాపులర్ అయిన, 16వ శతాబ్దానికి చెందిన మిచెల్ డి నోస్ట్రెడామ్ కూడా చెప్పాడు. ఐరోపా భూభాగాలు క్రూరమైన యుద్ధాల్లో పాల్గొంటాయని హెచ్చరించాడు. ఇది భారీ విధ్వంసం, భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలిగిస్తుందని అంచనా వేశాడు. అయితే, పుతిన్ ప్రారంభించిన ఉక్రెయిన్ యుద్ధం ఈ అంచనాలను నిజం చేస్తున్నట్లు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక, నోస్ట్రడమస్ చెప్పిన విషయాల్లో.. “పురాతన ప్లేగు శత్రువుల కంటే ఘోరంగా నష్టాన్ని కలిగిస్తుందని” కూడా చెప్పాడు. ఇది బ్రెజిల్‌లో అగ్నిపర్వతాల బూడిత, భారీ వరదలతో సహా ఇతర విపత్తులను సూచిస్తుంది. అలాగే, 2043 నాటికి యూరప్ ముస్లింల వశం అవుతుందనే ఊహకు, బలం చేకూరుస్తూ.. ఇరాన్‌తో పాటు ఇస్లామిక్ దేశాలు మిడిల్ ఈస్ట్ యుద్ధంలో భాగంగా యూరప్‌కు వార్నింగ్‌లు ఇస్తూనే ఉన్నాయి.బాబా వంగ ప్రవచనాల ప్రకారం, 2025లో భూమి పైకి గ్రహాంతర జీవులు రాబోతున్నారట. ఇది, ప్రపంచంలో కొత్త యుగానికి దారి తీస్తుందనీ? ఈ గ్రహాంతరవాసులు తమ ఉనికిని మానవాళికి తెలియజేస్తారని బాబా వంగ అంచనా వేసింది. ఇది, విశ్వంలో మనిషి స్థానాన్ని పూర్తిగా మారుస్తుందని చెప్పింది. అయితే, గ్రహాంతర జీవులతో మానవుల మొదటి ఎన్‌కౌంటర్ చాలా విచిత్రమైన పరిస్థితులలో జరుగుతుందని తెలిపింది. టెలీపతిలో ఇదొక పెద్ద పురోగతికి కారణం అవుతుందని అంచనా వేసింది. ఈ దశ మైండ్-టు-మైండ్ కమ్యూనియేషన్ టెక్నిక్‌ను పరిపూర్ణం చేసే అవకాశం ఉంది. గ్రహాంతర వాసులు ఏ ఉద్దేశాలతో భూమి పైకి వచ్చినప్పటకీ? 2025లో వారి రాక చరిత్రలో కీలక ఘట్టం అవుతుంది. ఇది మనిషి జాతులపై ఉన్న అభిప్రాయాలను మారుస్తుంది. విశ్వాన్ని మనిషి అర్థం చేసుకున్నదాని కంటే భిన్నంగా తర్వాతి పరిణామాలు కళ్లు తెరిపిస్తాయని ఈ అంచనాల ద్వారా అర్థమవుతుంది. నిజానికి, గ్రహాంతర జీవులను ఎదుర్కొనే ఈ అవకాశం చాలా కాలంగా మనిషి ఎదురు చూస్తోంది. ఇది అంతర్జాతీయంగా ఎప్పుడూ చర్చల్లో నానుతూనే ఉంది. ఈ దశలో, బాబా వంగ అంచనా ఖచ్చితమైనదని రుజువు చేయడానికి ఇప్పటికే చాలా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.బాబా వంగ చెప్పిన గ్రహాంతరవాసుల అంచనాకు బలం చేకూరుస్తూ.. “లివింగ్ నోస్ట్రాడమస్”గా పేరున్న 37 ఏళ్ల, అథోస్ సలోమ్ కూడా ఇదే విషయాన్ని డైలీ స్టార్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించాడు. 2028లో మానవులు తమ మధ్య జీవిస్తున్న గ్రహాంతర జీవుల ఉనికిని గుర్తిస్తారని చెప్పాడు. దీనికి తగ్గట్లే? ఆధునిక ప్రపంచంలో ప్రస్తుతం జరుగుతున్న శాస్త్రవేత్తల పరిశోధనలు ఈ అంచనాలకు దగ్గరగా కనిపిస్తున్నాయి. ఇక, 2025వ సంవత్సరంలో గ్రహాంతర జీవుల రాకను మించిన విషయాన్ని కూడా బాబా వంగ వెల్లడించింది.


# స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై విజ్ఞప్తులను స్వీకరించిన బీసీ కమిషన్



హనుమకొండ జిల్లా, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ దామాషాను ఖరారు చేసేందుకు బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే అంశంపై బహిరంగ విచారణలో భాగంగా రాష్ట్ర బీసీ కమిషన్ బృందం ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుండి విజ్ఞప్తులను స్వీకరించింది. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి అభిప్రాయాలు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ ఛైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో ఆరు జిల్లాల నుండి దరఖాస్తులను స్వీకరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఈనెల 6వ తేదీ నుండి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ప్రారంభమవుతుందని, సర్వే జరిగేటప్పుడు తమ వివరాలను ఎన్యుమ రేటర్లకు అందించాలన్నారు. అదేవిధంగా ఆయా జిల్లాల కలెక్టర్లు బీసీల స్థితిగతుల ఆధారంగా వివిధ అవకాశాల కల్పనకు కృషి చేయాల న్నారు. కొన్ని కులాలు తమ కులం పేర్లను మార్చాలని నివేదించారని, కమిషన్ ఇందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే లో అన్ని కుటుంబాలు నమోదు అయ్యేటట్టు ఆయా కుల సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్ లో ప్రజాభిప్రాయ బహిరంగ విచారణకు వచ్చిన బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు జయప్రకాశ్, సురేందర్, బాల లక్ష్మీ లకు హనుమకొండ, వరంగల్, ములుగు, జనగాం జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, దివాకర, రిజ్వాన్ భాషా షేక్ మొక్కలను అందించి ఘన స్వాగతం పలికారు. హనుమకొండ కలెక్టరేట్లో సాయంత్రం ఆరు గంటల వరకు ప్రజాభిప్రాయాలను బీసీ కమిషన్ బృందం దరఖాస్తులను స్వీకరించింది. సుదీర్ఘంగా సాగిన బీసీ కమిషన్ విచారణలో హనుమ కొండ, వరంగల్, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ జిల్లాల నుండి వచ్చిన కుల సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల నుండి అభ్యర్థనలను స్వీకరించారు. రిజర్వేష న్లు, కులాల స్థితిగతులపై వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల నుండి అభ్యర్థనలను వినడంతో పాటు లిఖితపూర్వ కంగా అందించిన విజ్ఞప్తులు, దరఖాస్తులను బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు జయప్రకాశ్, సురేందర్, బాలలక్ష్మీ స్వీకరించారు.స్థానిక సంస్థల రిజర్వేష న్ల దామాషాపై ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాభిప్రాయ బహిరంగ విచారణకు బీసీ కమిషన్ బృందం వచ్చిన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో తగిన ఏర్పాట్లను పూర్తి చేశారు.అర్జీలను బీసీ కమిషన్ బృందానికి సమర్పించేందుకు ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన కుల సంఘాల నాయకులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సహాయక కేంద్రం తోపాటు రిజిస్ట్రేషన్ కేంద్రాన్ని కలెక్టరేట్ ఆవరణలో అధికారులు ఏర్పాటు చేశారు. ఆయా జిల్లాల వారీగా కేటాయించిన సమయంలో బీసీ కమిషన్ బృందం వివిధ కులసంఘాల ప్రతినిధులతో పాటు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ విజ్ఞప్తులను అందించి ఆయా కులాలు ఎదుర్కొంటున్న స్థితిగతులను, దామాషా ప్రకారం అందాల్సిన వాటి వివరాలను నివేదిం చారు. తమ తమ సామాజిక వర్గాల వారీగా సరైన అవకాశాలు,ప్రాతి నిధ్యం, రాజకీయా ల్లో బీసీలకు దక్కాల్సిన అవకాశాలను కల్పించా లని వివిధ కుల సంఘాల ప్రతినిధులు కమిషన్ ముందు తమ అభిప్రాయా లను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి.రియాజ్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి,బీసీ సంక్షేమశాఖ అధికారులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్



ములుగు జిల్లా, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో ముందుగా మెడికల్ కళాశాలలో క్లాస్ రూమ్స్, లెక్చర్ హాల్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ రూమ్, లైబ్రరీ, ల్యాబ్, హాస్టల్, మెస్, టాయిలెట్స్ లలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయి లో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో తరగతులు కావాల్సిన అవసరమైన వసతి సౌకర్యం సమకూర్చాలని కలెక్టర్ సూచించారు. ఒకసారి కళాశాల తరగతులు ప్రారంభించిన తర్వాత మళ్లీ ఎలాంటి సమస్య ఉత్పన్నం కాకూడదని ఆయన తెలిపారు. తరగతుల కు సరిపడా ఫర్నిచర్ వచ్చిందా? ఇంకా ఏమైనా అవసరం ఉంటే సమకూర్చాలని, ప్రాక్టికల్స్ తరగతు లను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.నర్సింగ్ కళాశా లకు కావల్సిన మొదటి బ్యాచుకు 2 రూములు, ల్యాబ్స్ పార్టేశన్ ఏర్పాటు చేయాలన్నారు. కలశాల A, B, C బ్లాకుల లో అన్ని పనులు పూర్తి 10 రోజుల్లో అప్పగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

# ఎమ్మెల్యే మెగా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన అల్వాల గ్రామస్తులు



పెద్దమందడి, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామ మైసమ్మ దేవాలయాన్నికి ప్రభుత్వం తరఫునుంచి ఎండోమెంట్ ఇప్పించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డిని గ్రామస్తులు గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపులో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, కుప్పిరెడ్డి బల్రెడ్డి, బొందల కృష్ణయ్య యాదవ్, నందిపేట నీలయ్య యాదవ్, ఆదిత్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలతో అభిషేకం

## - డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

## - కాకతీయ యూనివర్సిటీ తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ




హనుమకొండ కేయు, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): హాస్టళ్లు, గురుకులాలు, ఇతర ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్ మరియు కాస్మోటిస్ చార్జీలు పెంచుతూ ఉత్తర్వులు చేయడాన్ని హర్షిస్తూ తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ అధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలతో అభిషేకం చేసి స్వీట్లు పంచారు. అనంతరం తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి నరేష్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వం 7 ఏళ్లుగా డైట్ చార్జీలు మరియు 16 ఏళ్లుగా కాస్మోటిక్ చార్జీలు పెంచలేదని, ప్రస్తుతం విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప మనసును చాటుకున్నారని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 7,65,705 మంది పేద విద్యార్థులకు మేలు కోరుతూ ప్రభుత్వం ఏకంగా 40శాతం డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచిదని, వివిధ శాఖల ఆధ్వర్యంలోని హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్ మరియు కాస్మోటిస్ చార్జీలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం సంతోషదాయకం అన్నారు,డైట్ చార్జీలు: 3 నుంచి 7వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.950 నుంచి రూ.1330కు పెంపు,8 నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.1100 నుంచి రూ.1540కు పెంపు,ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు రూ.1500 నుంచి రూ. 2100కు పెంపు, కాస్మోటిక్ చార్జీలు: 3 నుంచి7వ తరగతి విద్యార్థినులకు రూ.55 నుంచి రూ.175 కు పెంపు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ.75 నుంచి రూ.275కు పెంపు.విద్యార్థులకు 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి 150కు పెంపు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి రూ.200కు పెంచడం జరిగిందని, విద్యార్థి నిరుద్యోగ జేఏసీ పక్షాన సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ ఇంచార్జ్ పడిగెల అభిరామ్, కేయూ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు గుండేటి సుమన్, నిరుద్యోగ జేఏసీ నాయకులు కిరణ్, సోనీ,రజిత, అశ్విని,అనిల్, షరీప్, శ్రీకాంత్, క్రాంతి, మురళి, నవీన్ నాయక్, చందర్, అరుణ్ కుమార్, సాయి వికాస్ లతో తదితరులు పాల్గొన్నారు.

# కేయు ఫార్మసీ విభాగ ప్రీ పీహెచ్డి పరిక్షలు వాయిదా

హనుమకొండ కేయు, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): నవంబర్ 4వ తేది మరియు 8వ తేదిన జరుగవలసిన కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ విభాగ ప్రీ పీహెచ్డి పరిక్షలు వాయిదా వేస్తునట్టు, మిగితా విభాగ ప్రీ పీహెచ్డి పరిక్షలు నవంబర్ 4వ తేది మరియు 8వ తేదిలలో యధావిధిగా జరుగుతాయి అని, పరిశోధక విద్యార్థులు గమనించాలని విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్. నరసింహచారి, అదనపు పరిక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ బి.ఎస్. ఎల్ సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు

# నూతన ఆర్టిఓను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



ములుగు, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా ఆర్టిఓగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి.శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ శనివారం కలవడం జరిగింది. ఇటీవలే ములుగు జిల్లా రవాణా శాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి గంధ్రత్ జయాకర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జన్ను రవి, ఇంచర్ల పీఏసిఎస్ చైర్మన్ చిక్కుల రాములు, ములుగు పీఏసిఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజు, మంత్రి సీతక్క పీఆర్ఓ బొమ్మకంటి రమేష్, లక్కీ, రామకృష్ణ పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో బంగారం చోరీ

## - మూడున్నర తులాల బంగారం, కొంత మేర వెండి అపహరణ



జవహర్ నగర్, నవంబర్ 2 (తీన్మార్ న్యూస్): బంధువుల ఇంటికి వెళ్ళొచ్చే సరికి ఇంట్లో చోరీ జరిగింది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్నగర్ కార్పొరేషన్ సంతోష్నగర్కాలనీలో మొలుగూరి కృష్ణశివకుమార్ కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. బోడుప్పల్లోని బంధువుల ఇంటికి శుక్రవారం కుటుంబసమేతంగా వెళ్ళారు. శనివారం రాత్రి ఇంటికి వచ్చి చూడగా ఇంటి ప్రధాన గేటు తాళం పగులగొట్టి కనిపించింది. వెంటనే ఇంట్లోకి వెళ్ళి పరిశీలించగా వస్తువులు చిందరవందరగా పడేసి కనిపించగా, బీరువాలోని బంగారం, వెండి ఆభరణాలు కనిపించలేదు. పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం సహాయంతో తనిఖీ చేశారు. మూడున్నర తులాల బంగారం, కొంత మేర వెండి ఆభరణాలు పోయాలని ఫిర్యాదు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జీడికల్ బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు



జనగామ జిల్లా, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): జనగామ, యాదగిరిగుట్ట ల నుండి జీడికల్ వెళ్లేందుకు భక్తులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తాం. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు వసతుల కల్పన మెరుగుకు చర్యలు తీసుకుంటాం. రహదారి మరమ్మత్తులు చేపడతాం, విద్యుత్ సౌకర్యం, పోలీసు శాఖ భద్రత, వైద్య సౌకర్యాలు కల్పిస్తాం. జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలంలోని జీడికల్లులో నిర్వహించే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ లతో కలిసి స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని జిల్లా లోని లింగాల ఘన్పూర్ మండలంలో ఉన్న జీడికల్ శివాలయానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తెలిపారు. జీడికల్ శివాలయం ప్రాశస్త్యాన్ని తెలియజేస్తూ అత్యంత పురాతన దేవాలయంగా పేర్కొన్నారు. నవంబర్ 14వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలను ఘనంగా చేపడతామన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయిస్తామన్నారు. అదేవిధంగా తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు, మహిళలకు ప్రత్యేక భద్రత కల్పిస్తామన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, పోలీస్ వారిచే భద్రత కు 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు, వైద్య శిబిరములు నిర్వహణ, 108 వాహనం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు సంయుక్తంగా పర్యవేక్షించి ఏర్పాట్లు చేపడతారన్నారు. బస్సు సౌకర్యం కొరకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల కాలంలో నిరంతరంగా పర్యవేక్షణ ఉంటుందని, పరిశుభ్రత కొరకు అదనంగా శానిటేషన్ వర్కర్స్ ను ఏర్పాటు చేసి పారిశుధ్యం మెరుగుపరుస్తామన్నారు. ఈ సమావేశంలో జనగామ ఆర్డీవో గోపి రామ్, ఏసిపి బీమ్ శర్మ, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ అధికారి వేణు మాధవ్ ,జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, జిల్లా వైద్య శాఖ అధికారి కే. మల్లికార్జున్ రావు, దేవాదాయ శాఖ ఈవో లు వంశీ, రాములు, అర్చకులు భార్గవాచార్య ఎక్స్ చైర్మన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

**– బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**



నర్వ, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని నర్వ మండలం లంకల గ్రామంలో బిజెపి ప్రాథమిక సభ్యత్వంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ఆధ్వర్యం లో ప్రతి ఇంటింటికి నరేంద్ర మోడీ సుభిక్షమైన పాలనను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి గడపగడపకు చేరవేసి గ్రామ కార్యకర్తలతో కలిసి జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో వంద మందికి పైగా శనివారం రోజు సభ్యత్వ నమోదు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలా పనిచేయాలని స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ఉండాలనిలక్ష్యానికి మించి బిజెపి సభ్యత్వ నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు స్వామి, రాజారెడ్డి, విజయరామ్, రాజశేఖర్ రెడ్డి,రత్నాకర్ రెడ్డి,తిరుపతయ్య,రాముతదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు

**– జిల్లా కలెక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకం కింద వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర పాఠశాల విద్య సంచాలకులు నరసింహారెడ్డి, రాష్ట్ర వయోజన విద్య సంచాలకులు ఉషారాణితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉల్లాస్ పథకం కింద అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హనుమకొండ కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి హాజరై మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ సిస్టం కింద వరంగల్ జిల్లాలో 19,808 మంది వయోజనులను అక్షరాసులుగా చేసే లక్ష్యం కాగా, సుమారు 1500 వయోజనులు ఇప్పటికే గుర్తించామని, ప్రతి ఐదుగురి వయోజనులకు ఒక వాలంటరీ చొప్పున వాలంటీర్ల ద్వారా వయోజనులను అక్షరాస్యులుగా చేయనున్నట్లు తెలిపారు. దీనికిగాను సంబంధిత శాఖల అధికారులతో జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేసి ప్రతి పక్షం రోజులకు ఒకసారి సమీక్షించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ, కుటుంబ సంక్షేమం తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఉల్లాస్ పథకం లక్ష్యమన్నారు. హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి గణేష్ మాట్లాడుతూ జిల్లాలో 19,250 నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్, హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారులు జ్ఞానేశ్వర్, వాసంతి, వయోజన విద్య సంచాలకులు ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమిషన్ విచారణకు జిల్లా నుండి 236 దరఖాస్తులు



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): హన్మకొండ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో శనివారం రాష్ట్ర తెలంగాణ వెనుకబడిన తరగతులు కమీషన్ గౌ.గోపిశెట్టి నిరంజన్ చైర్మన్ బృందం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రములో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్ ఖరారు చేసే అంశం పై బహిరంగ విచారణ కార్యక్రమం జరిగింది. మహబూబాబాద్ జిల్లా నుండి (27) పిటిషనర్లు, పాల్గొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో హాజరైన ఈ సమావేశంలో, మహబూబాబాద్ జిల్లాకు చెందిన భూపతి మల్లయ్య, వీరముష్టి కులం నుండి వినతి సమర్పించారు. తమ కులం పేరు వీరభద్ర కులంగా మార్చాలని కోరారు. వేముల వెంకన్న మాట్లాడుతూ పద్మశాలి కులాలకు సంబంధించి మహబూబాబాద్ పట్టణంలో టెక్స్టైల్ పార్కు సేకరణ కోసం 200 ఎకరాల భూమిని కేటాయించాలని తద్వారా 20వేల మందికి ఉపాధి అవకాశాలు ఉంటాయని కోరారు. గాండ్ల సంక్షేమ సంఘం డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని దేవాలయాలలో దీపం నైవేద్యం కోసం నూనెను సమర్పించేది తామే అని తమకి అన్ని దేవాలయాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తమ కులాన్ని బీసీ బి నుండి బీసీఏకి మార్చాలని వారు కోరారు. దంతాలపల్లి కి చెందిన తురుపాటి వెంకటేష్, పర్వతం తిరుపతయ్య, బేడ బుడగ జంగాలు, తమకు విద్య ఉపాధి రంగాల్లో అవకాశం కల్పించాలని ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎస్సీ సబ్కాస్టులో ఉన్నామని వారికి మరిన్ని అవకాశాలు కల్పించాలని సంచార ప్రాంతాలలో ఉపాధి ఉన్నచోటనే సర్వేను నమోదు చేయాలని కోరారు. ఇలా సుమారు ఉమ్మడి జిల్లాకు సంబంధించి (236) దరఖాస్తులు వచ్చాయని, తెలిపారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన వివిధ కుల సంఘాల నాయకులు (27) దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం అధికారి నరసింహస్వామి, సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి



వనపర్తి జిల్లా,నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మాజీ వ్యవసాయక శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, శనివారం జిల్లా ఎస్పీ ఐపీఎస్ రావుల గిరిధర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ ఎం.పి.టి.సి ధర్మా నాయక్, మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్. తిరుమల్, నాయకులు మహేశ్వర్ రెడ్డి, జోహేబ్ హుస్సేన్,సయ్యద్. జమీల్, మాజీ సర్పంచ్ పద్మ వెంకటయ్య, చిట్యాల. రాము, గోర్ల.ప్రేమ్ కుమార్, వజ్రాల.రమేష్ తదితరులున్నారు.

# ప్రజలకు మేలు చేకూర్చేందుకే కుటుంబ సమగ్ర సర్వే

**– రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నా రెడ్డి**

**– ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**కుటుంబ సర్వే లో భాస్వామ్యం అవ్వాలని పిలుపు**



వనపర్తి జిల్లా, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టాబోవు సమగ్ర కుటుంబ సర్వే ప్రజలకు మేలు చేకూర్చేందుకేననీ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి ,ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే పై సలహాలు, సూచనలు కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డితో పాటుగా ప్రజా, కుల సంఘాల పెద్దలు, ప్రతినిధులు, మేధావి వర్గం, న్యాయ వాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్వహించిన సర్వే ఫలితాలను వెల్లడించలేదని, తద్వారా కొన్ని వర్గాల ప్రజలకే లబ్ధి చేకూరిందని విమర్శించారు. నవంబర్ 6 వతేది నుండి ప్రారంభించే కుటుంబ సమగ్ర సర్వే దా.మా.శా ప్రాతిపదిక నిధుల కేటాయింపు, సంక్షేమ పథకాలు అమలు కు తోడ్పడుతుందని తెలిపారు. కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస పార్టీ ఓబీసీ సెల్ జాతీయ సమన్వయకర్త కేతురి వెంకట్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నాయకులు, పట్టణ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల పెద్దలు, న్యాయ వాదులు, ఉద్యోగులు, మేధావులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి పథకంతో ఆర్థికాభివృద్ధి

**– దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**



దేవరకద్ర, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు 1 కోటి 2 లక్షల రూపాయల చెక్ లను మహిళా సంఘాలకు అధికారులతో కలిసి పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా మహిళ శక్తి పథకంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం మహిళ శక్తి పథకం ఆర్థిక చేయూతనందించి ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు మహిళ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళా సంఘం సభ్యులు వ్యాపారాలు చేసి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం కొన్ని పథకాలను ప్రవేశపెట్టిందాని, మహిళ ఇందిరా శక్తి పథకంలో పెరటికోళ్ల పెంపకం, ఇందిరా డెయిరీ, మిల్క్పార్లర్లు, మహిళ క్యాంటీన్ తదితర పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. మహిళలు స్వయం సహాయక గ్రూపుల ద్వారా రుణాలు తీసుకుని వ్యాపార రంగంలోరాణించాలన్నారు. మహిళా సాధికారతలో భాగంగా మన ప్రభుత్వం స్కూల్ యూనిఫామ్ లను కుట్టే బాధ్యత,ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యతలను తమ ప్రభుత్వం ఐకేపీకి అప్పగించిందన్నారు. అంతేకాక ఔత్సాహిక మహిళలు తమ ఉత్పత్తులను అమ్ముకునేందుకు శిల్పారామంలో ప్రత్యేక స్టాల్ లను ఏర్పాటు చేశామని తెలియజేస్తూ మహిళా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయ్యామని తెలిపారు.

# ప్రభుత్వం ప్రజలందరికీ ఉచిత గుండె పరీక్షలు నిర్వహించాలి

**– పౌరస్పందన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్**



నేరేడుచర్ల, నవంబర్ 2 (తీన్మార్ న్యూస్): ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రతి పౌరునికి గుండె పరీక్షలు విధిగా నిర్వహించి ప్రజల ప్రాణాలు కాపాడాలని జిల్లా పౌర స్పందన వేదిక ఉపాధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట వయసుతో సంబంధం లేకుండా కార్డియాక్ అరెస్టుతో ఎన్నో వందల ప్రాణాలు పోతున్నాయని, కనీసం ముందస్తు లక్షణాలు లేకుండా వస్తున్న హృద్రోగ మరణాలు అరికట్టాలంటే ప్రభుత్వమే బాధ్యతగా అన్ని గ్రామాలు, పట్టణాల్లో ఉచిత హృద్రోగ పరీక్షలతో పాటు బిపి, షుగర్ తదితర ముఖ్యమైన పరీక్షలు నిర్వహించి ప్రజల ప్రాణాలకు బాధ్యత తీసుకోవాలని కోరారు. గతంలో వయసు మీద పడినవారికి, అనారోగ్య సమస్యలు ఉన్నవారికి మాత్రమే గుండెపోట్లు వచ్చేవని, ముఖ్యంగా కరోనా తర్వాత వయసుతో సంబంధం లేకుండా భావి భారత యువత మృత్యువాత పడుతున్నారని, కొన్ని విశ్లేషణలు చెబుతున్నాయి. కరోనాకు తీసుకున్న వ్యాక్సినే కారణమని, చెబుతున్నా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంలో నిర్లక్ష్యంతో పాటు ఆర్థిక బారం అవుతున్న కారణంగానే ఎక్కువమంది ప్రజలు పరీక్షలకు మొగ్గు చూపటం లేదని, ప్రభుత్వమే బాధ్యతగా ఆరోగ్య పరీక్షల నిర్వహణ జరిపితే మరణాల్ని నివారించే అవకాశం ఉన్నందున ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన ఆరోగ్య పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో హుజూర్నగర్ డివిజన్ పౌరస్పందన వేదిక అధ్యక్షులు శ్రీరాముల ఆంజనేయులు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు నందిగామ,రత్న కుమార్, కొప్పురామకృష్ణలు పాల్గొన్నారు

# అవినీతికి పాల్పడిన డిఎం ఇర్ఫాన్ ను సస్పెండ్ చేయాలి

**ఖిల్లా గణపురం మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్**



వనపర్తి జిల్లా, నవంబర్ 2 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండలంలో శనివారం మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో కృష్ణ నాయక్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో దాదాపు 173 రైస్ మిల్లులు ఉన్నాయి. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైస్ మిల్లులకు చాలా స్వేచ్ఛ ఉండేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు వచ్చి 10 నెలలు అవుతోంది.ఇక్కడ పౌరసరఫరాల శాఖ అధికారి యం.డి ఇర్ఫాన్. గతంలో ఆయన నల్గొండ జిల్లా లో డి.యంగా పని చేసి, అవినీతికి పాల్పడటంతో అక్కడి అధికారులు అతని సస్పెండ్ చేయడం జరిగింది. కానీ మన వనపర్తి జిల్లా జిల్లా ఎంఎల్ఏ అతనితో చేతివాట పుచ్చుకొని, వనపర్తి డి.యంగా తీసుకొచ్చారని అధికారులకు ఇచ్చిన చేతి వాట ని ఎలా వసూలు చేయాలని ఏమో మరి, అతను వచ్చాక దాదాపు 758 ఎస్పీలు వివిధ గోధములోకి వచ్చాయి, అదేవిధంగా 250 సీఎంఆర్ వివిధ గోదాములలోకి చేరాయి. కానీ ఈ డి.ఎం ఒక్కొక్క ఎస్పిఆర్ దగ్గర 10 నుండి 20వేల రూపాయలు వసూలు చేస్తూ దాదాపు అన్ని రైస్ మిల్లు దగ్గరనుంచి కోటి నుండి కోటి యాభై లక్షల దాకా వసూలు చేశారు. రాజకీయ నాయకుల ద్వారా పత్రిక మిత్రుల ద్వారా ఈ డి.యం చేసే అవినీతిని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళటంతో ఆయన యాక్షన్ తీసుకొని,అతని ట్రాన్స్ఫర్ చేయగా గత మూడు రోజుల నుండి ప్రస్తుత రాజకీయ అండ చూసుకొని ఎక్కడికి వెళ్ళటం లేదని తెలిపారు. కలెక్టర్ మరియు ప్రజా ప్రతినిధులు, అవినీతికి ఎవరైతే పాల్పడుతున్నారో వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాల్సిన బాధ్యత మీపై ఉంది అని తెలిపారు. డిఎం ఇర్ఫాన్ అవినీతి రైస్ మిల్లర్ల యాజమాన్యాన్ని బెదిరించే వారి ద్వారా లక్షల రూపాయల డబ్బులు వసూలు చేసేదాకా వెళ్లడంతో , రైస్ మిల్ యాజమాన్యులు ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి చెప్పిన కూడా వారి బాధను పెడచెవిన పెట్టారని తెలిపారు. డి.ఎం ఇర్ఫాన్ను సస్పెండ్ చేసి అతడు వసూలు చేసిన డబ్బులు మొత్తం రికవరీ చేయకపోతే దీని వెనక ఎమ్మెల్యే హస్తం ఉంది అని తెలుసుకోవచన్ని ఘనపూర్ మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ తెలిపారు. చిన్నారెడ్డి అన్నకి కూడా ఒక విన్నపం ఎవరైతే జిల్లాలో అవినీతికి పాల్పడుతున్నారు వారి పై ఎంక్వయిరీ చేసి వారిని సస్పెండ్ అయ్యేలా చేయాలని, ఒక్క పౌర శాఖలోనే ఇంతగా అవినీతి ఉంటే ఇరిగేషన్ శాఖలో ఎడ్యుకేషన్ శాఖలో మిగతా శాఖలలో ఎంత అవినీతి ఉంటుందో మీరే గమనించ గలరు. జిల్లా కలెక్టర్ ని మరియు ప్రజా ప్రతినిధులను ఒక సమావేశం ఏర్పరిచి మన జిల్లాలో అవినీతిని నిర్మూలించడానికి కృషి చేయాల్సిన బాధ్యత మీకు ఉందని తెలియజేస్తున్నాను అని అన్నారు.

# స్థానిక సంస్థల గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

**– బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**

నర్వ, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని నర్వ మండలం లంకల గ్రామంలో బిజెపి ప్రాథమిక సభ్యత్వంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి నరేంద్ర మోడీ సుభిక్షమైన పాలనను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి గడపగడపకు చేరవేసి గ్రామ కార్యకర్తలతో కలిసి జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో వంద మందికి పైగా శనివారం రోజు సభ్యత్వ నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలా పనిచేయాలని స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ఉండాలని లక్ష్యానికి మించి



బిజెపి సభ్యత్వ నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు స్వామి, రాజారెడ్డి, విజయరామ్, రాజశేఖర్ రెడ్డి,రత్నాకర్ రెడ్డి, తిరుపతయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): కొత్తగూడెం నెహ్రూ నగర్ లో గల గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గురుకుల వసతి గృహంలో సౌకర్యాలు సమస్యలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. నిబంధనల ప్రకారం విద్యార్థులకు దించాల్సిన ఆహారం, విద్యా సామాగ్రి ఇతర సౌకర్యాల గురించి అక్కడ విద్యార్థులను అడిగి తెలుసుకుంటూ వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కళాశాల ప్రిన్సిపల్ అనురాధను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిలకు కావలసిన మెరుగైన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే న్యాక్ (%చీూూజ%) అక్రిడేషన్ కోసం మరియు విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు ప్రణాళికలు ఏ విధంగా నిర్మించుకోవాలి అని



విద్యార్థులకు మరియు సిబ్బందికు తగు సూచనలు చేశారు. విద్యార్థినులు ఏవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**– రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**– అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి**

**– ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు**

**– ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

హనుమకొండ జిల్లా, నవంబర్ 02 (తీన్మార్ న్యూస్): జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని,కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్



మిల్లర్ల వద్ద తాళ్ళు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి హనుమకొండ, వరంగల్, ములుగు జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సతీష్ శారద, దివాకర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దీపావళి విషాదాలు వేర్వేరు ప్రమాదాల్లో 9 మంది మృతి

**ఉల్లిపాయ బాంబు పేలి వ్యక్తి శరీరం ఛిద్రం**

హైదరాబాద్: దీపావళి పండుగ రోజున ఏపీలో తీవ్ర విషాదాలు చోటు చేసుకున్నాయి. ఏలూరులో ఓ వ్యక్తి బాణాసంచా తీసుకెళ్తుండగా భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటన నగరంలోని తూర్పు వీధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుధాకర్ అనే వ్యక్తి బైక్‌పై ఉల్లిపాయ బాంబుల బస్తా తీసుకెళ్తున్నాడు. గంగానమ్మ ఆలయం సమీపంలోకి వచ్చేసరికి రోడ్డుపై గుంత కారణంగా బైక్‌పై నుంచి బస్తా కింద పడింది. ఈ క్రమంలో భారీ పేలుడు సంభవించి అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుడి శరీర భాగాలు ఛిద్రమయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశాఖలో అగ్నిప్రమాదం:

అటు, విశాఖ జైలు రోడ్డులో ఉన్న ఎస్బీఐ మెయిన్ బ్రాంచ్‌లో గురువారం ఉదయం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కార్యాలయంలో మంటలు చెలరేగగా.. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని 3 ఫైరింజన్లతో మంటలు అదుపులోకి తెచ్చారు. మంటల్లో కంప్యూటర్లు, విలువైన డాక్యుమెంట్లు కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే, దీపావళి రోజున సెలవు కావడంతో సిబ్బంది సైతం ఎవరూ లేకపోవడం మంటలు చెలరేగడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిగిన తర్వాతే వివరణ ఇస్తామని అధికారులు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని..:

ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని తల్లీకుమార్తెలు మృతి చెందిన ఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో చోటు చేసుకుంది. శిరీష అనే మహిళ తన తల్లి వజ్రమ్మను విజయవాడ ప్యాసింజర్ రైలు ఎక్కించేందుకు కావలి రైల్వే స్టేషన్‌కు వచ్చారు. పట్టాలు దాటుతున్న క్రమంలో వజ్రమ్మ 3వ ప్లాట్‌ఫాం ఎక్కలేకపోవడంతో.. శిరీష సాయం చేయబోయింది. ఇంతలో వేగంగా వచ్చిన కోయంబత్తూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఇద్దరినీ ఢీకొట్టింది. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. రైల్వే పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురు:

మరోవైపు, గురువారం జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. అల్లూరి జిల్లా చింతపల్లి మండలం లంబసింగి ఘాట్ రోడ్డులో వ్యాన్, బైక్ ఢీకొని ఇద్దరు మృతి చెందారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అటు, ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం ఆత్కూర్ క్రాస్ రోడ్డు వద్ద జరిగిన మరో ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. లారీ, ఆటో ఢీకొని డ్రైవర్ సహా మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. లారీ డ్రైవర్ అతి వేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విశాఖ జిల్లా పద్మనాభం మండలం కురపల్లి గ్రామంలో ఓ ప్రైవేటు రిసార్టులో పుట్టినరోజు వేడుకలు విషాదం నింపాయి. స్నేహితులతో కలిసి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న అభిషేక్ వంశీ (24) అనే వ్యక్తి మద్యం తాగి స్విమ్మింగ్ పూల్‌లో దిగి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడు ఎంవీపీ కాలనీగా చెందినవాడిగా గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సర్కారు భూముల్లోఅక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

**కాప్రా తహశీల్దార్ సుచరిత**

జవహర్ నగర్, నవంబర్ 2 (తీన్మార్ న్యూస్): సర్కారు భూముల్లో అక్రమాలను ఉపేక్షించబోమని, కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కాప్రా తహశీల్దార్ సుచరిత హెచ్చరించారు. జవహర్ నగర్ కార్పొరేషన్లోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కాప్రా తహశీల్దార్ సుచరిత ఆదేశాల మేరకు శనివారం రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బందిపై దాడులు చేసేందుకు వస్తున్న రౌడి ముకాలపై కేసులు నమోదు చేస్తామని, పేద ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వ భూముల్లో అక్రమ లేఅవుట్లు వేస్తూ అమ్ముతున్న వారిపై ప్రత్యేక నజర్ పెట్టామని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్




వేసి కాపాడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రమేష్, వీరేంద్ర సాయి, సిబ్బంది రవి, సాయిలు పాల్గొన్నారు.

# సత్యనిష్ఠ, నిజాయితి పాటించడమే జాతి సౌభాగ్యానికి శ్రేయస్కరం

**– దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్**

**– నిఘా అవగాహన వారోత్సవంలో భాగంగా ఇంటిగ్రిటీ వాకథాన్‌ను నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే**

హైదరాబాద్: దక్షిణ మధ్య రైల్వే నిఘా అవగాహన వారోత్సవంలో భాగంగా 2 నవంబర్ 2024న నెక్లెస్ రోడ్డు రైల్వే స్టేషన్ ప్రాంగణములో దక్షిణ మధ్య రైల్వే ఇంటిగ్రిటీ వాకథాన్‌ను నిర్వహించింది. ఈ ఐక్యత వాకథాన్ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్, దక్షిణ మధ్య రైల్వేఅదనపు జనరల్ మేనేజర్ శ్రీ నీరజ్ అగర్వాల్ దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ జె.వినయన్, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు, హైదరాబాద్ డివిజన్, డివిజనల్ రైల్వే మేనేజర్, సీనియర్ రైల్వే అధికారులు, క్రీడాకారులు, రైల్వే సిబ్బంది, పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ అరుణ్ కుమార్ జైన్ గారు సత్యనిష్ఠ, నిఘా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం %–% ప్రజా జీవితంలో సత్యనిష్ఠ సంస్కృతిని, నిస్వార్థతను పెంపొందించడానికి, అవినీతి యొక్క ప్రతికూల ప్రభావాన్ని ప్రచారం చేయడంతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించడానికి, అవినీతిని సున్నా స్థాయికి తీసుకురావడానికి దక్షిణ మధ్య రైల్వే యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించడం. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ.. సత్యనిష్ఠ అంటే కేవలం నిజాయితీ మాత్రమే కాదు, మన మేధస్సు మనస్సు యొక్క మిళితం అని కూడా తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో మంచి విలువలు, అభ్యాసాలను ఏకీకృతం చేస్తూ జీవన విధానంగా మార్చుకోవాలని అన్నారు. సహోద్యోగులు, పొరుగువారిలో కూడా ఆ సంస్కృతిని




ప్రోత్సహించాలని ఆయన సూచించారు. కేవలం మనలో చిత్తశుద్ధిని పాటించడమే కాకుండా మన సమాజం చుట్టూ చిత్తశుద్ధితో కూడిన సంస్కృతిని వ్యాపింప చేయాలని అన్నారు. మనం చిత్తశుద్ధితో ఏది చేసినా అది మన జాతి సౌభాగ్యానికి తోడ్పడుతుందని ఆయన తెలిపారు. నిఘా అవగాహన వారోత్సవంలో భాగంగా ప్రజలకు, పాఠశాల/కళాశాల విద్యార్థులకు, రైల్వే సిబ్బందికి అవగాహన కల్పించేందుకు శిక్షణలు, సెమినార్‌లు, పోటీలు వంటి పలు కార్యక్రమాలను చేపట్టినందుకు విజిలెన్స్ శాఖను జనరల్ మేనేజర్ అభినందించారు. దేశ శ్రేయస్సు కోసం సంపూర్ణ సత్యనిష్ఠ, నిజాయితీని కాపాడుకుందామని ప్రతిజ్ఞ చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ జె.వినయన్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ వాక్‌థాన్‌తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ముగిశాయని ఆయన తెలిపారు. నిజాయతీతో, గుణ బలంతో జాతిని ఏకతాటిపైకి తెచ్చిన ప్రసిద్ధి చెందిన గొప్ప నాయకుడైన సర్దార్ వల్ల భాయి పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నిఘా అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనరల్ మేనేజర్ జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీలో 'కల్చర్ ఆఫ్ ఇంటెగ్రిటీ ఫర్ నేషన్స్ ప్రోస్పెరిటీ' అనే అంశంపై నిర్వహించిన క్యారికేచర్ పెయింటింగ్ విజేతలకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

# బుద్ధవనంలో అభివృద్ధికి చర్యలు

**పరిశీలించిన మంత్రి జూపల్లి**

నల్గొండ: నాగార్జునసాగర్, బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో స్టార్ హోటల్ నిర్మాణంతో పాటు, వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. అయన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం పరిసర ప్రాంతాలను శ్రీ రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కమలేష్ డి.పాటిల్ (దాజి )తో కలిసి పరిశీలించారు. ముందుగా విజయ విహార్ లో బుద్ధవనం లే-అవుట్ ,విజయ విహార్ లేఔట్లను పరిశీలించారు .మొత్తం 270 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న బుధవనంలో ఉన్న విశేషాలను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి .ప్రకాష్ రెడ్డి , బుద్ధవనం కన్సల్టెంట్ శివనాగిరెడ్డిలు మంత్రికి,దాజికి వివరించారు. నాగార్జున సాగర్ ,బుద్ధవనానికి ఆసియా ఖండంలోని పలు దేశాల నుండి బౌద్ధులు ఇక్కడికి వస్తారని ,ప్రత్యేకించి శ్రీలంక, ఇతర ఆసియా ఖండాల నుండి ఎక్కువ మంది వస్తారని ,వారికి అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించాల్సి ఉందని ,అప్పుడు ఇంకా ఇతర దేశాల నుండి సైతం బౌద్ధులు ఇక్కడికి వచ్చేందుకు అవకాశం ఉందని మంత్రి అన్నారు. బుద్ధవనం పరిసర ప్రాంతాలతో పాటు, విజయ విహార్ లో ఉన్న స్థలం వివరాలు, అలాగే నాగార్జునసాగర్ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహించి వివరాలు సమర్పించాలని ఈ సందర్భంగా మంత్రి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆదేశించారు. అనంతరం మంత్రి, దాజితో కలిసి బుద్ధవనం పక్కన ఉన్న విపస్యన ధ్యాన కేంద్రం పరిసర ప్రాంతాలను, ఇతర ప్రదేశాలను పరిశీలించారు . ఆ తర్వాత స్థానిక శాసనసభ్యులు కె.జయవీర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... నాగార్జున సాగర్ ను అభివృద్ధి చేసేందుకు, ప్రత్యేకించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు పర్యటకశాఖ తరపున చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుద్ధవనం చూడడానికి ప్రపంచంలోని ఇతర దేశాల నుండి ఆషియా దేశాల నుండి ఎంతోమంది భౌద్దులు ,ఇతరులు వస్తున్నారని,ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా సౌకర్యాలను కల్పించేందుకు, ముఖ్యంగా బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో స్టార్ హోటల్ నిర్మాణం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లో వాటర్ స్పోర్ట్స్ ను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ సమీపంలో ఉన్న రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దాజితో కలిసి సందర్శించినట్లు తెలిపారు .స్టార్ హోటల్, వాటర్ స్పోర్ట్స్ తో పాటు, ఈ ప్రాంతంలో అన్ని వర్గాల వారికి అందుబాటు లో ఉండే విధంగా కాటేజీల నిర్మాణాన్ని చేపట్టనున్నామని, నాగార్జున సాగర్ తో పాటు, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నూటికి నూరు శాతం పెద్ద ఎత్తున టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి వెల్లడించారు. అంతకు ముందు విజయ్ విహార్ లో స్థానిక శాసనసభ్యులు కే.జయవీర్ మాట్లాడుతూ, నాగార్జునసాగర్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని, ప్రత్యేకంగా కృష్ణా నది సమీపంలో ఉండడం ,కొండలు ,ఇక్కడ పరిసరాలు ,బుద్ధవనం పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి ఆస్కారం ఉందన్నారు . రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎం డి ప్రకాష్ రెడ్డి,ఓఎస్ డి. సూధన్ రెడ్డి, బుద్ధిష్ట్ కన్సల్టెంట్ శివనాగిరెడ్డి, బుద్ధవనం డిజైనర్, ఇంచార్జ్ శ్యాంసుందర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తదితరులు ఉన్నారు.

# నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు లాంచ్ ప్రారంభం..

**– 120 కిలోమీటర్లు, 6 గంటల ప్రయాణంలో, నాగార్జున కొండ, నందికొండ, సలేశ్వరం నల్లమల్ల అటవీ అందాల మధ్య సాగే అద్భుత ప్రయాణం**

హైదరాబాద్: తెలంగాణ ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు అద్భుత బోటు ప్రయాణాన్ని నేడు కార్తీక మాసం తొలిరోజు పర్యాటకశాఖ ప్రారంభించింది. గత ఐదేళ్లుగా ప్లాన్ చేస్తున్నప్పటికీ నాగార్జునసాగర్ డ్యాంలో సరైన మట్టంలో నీటి లభ్యత లేకపోవడం, కరోనా మహమ్మారి తదితర కారణాలవల్ల వాయిదాపడుతూ వచ్చింది. ప్రస్తుత వర్షాకాల సీజన్లో విస్తృతస్థాయిలో వర్షాలు పడడం వల్ల కృష్ణానది తీరం వెంట, అటు శ్రీశైలం నుండి ఇటు నాగార్జునసాగర్ డ్యాం వరకు గరిష్ట మట్టంలో నీటి లభ్యత ఉండటం వల్ల రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నేడు నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు ఈ బోట్ (లాంచ్) ప్రయాణాన్ని ప్రారంభించింది. దాదాపు 120 కిలోమీటర్ల దూరం ఉండే ఈ లాంచ్ ప్రయాణానికి మొట్టమొదటి రోజున తెలంగాణ రాష్ట్రంతో పాటు పరిసర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున పర్యాటకులు వచ్చారు. పర్యాటకులు నాగార్జునసాగర్ నుండి నందికొండ మీదుగా, ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీ ప్రాంత అందాలను చూసేలా లాంచీ ప్రయాణానికి పర్యాటక శాఖ నేడు శ్రీకారం చుట్టింది. మరొక టూరిజం ప్యాకేజి, నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ సేవలను కూడా నేడు అందుబాటులోకి తెచ్చింది.. కొల్హాపూర్ మండలం సోమశిల తీరంలో 120 మంది ప్రయాణించేలా ఏసీ లాంచీని అధికారులు నేడు ప్రారంభించారు. శ్రీశైలం వరకు (120 కిలోమీటర్లు) 7 గంటల పాటు లాంచీ ప్రయాణం ఉంటుంది.

# ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా సాగర్

**– ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో స్టార్ హోటల్ నిర్మాణం**

**– పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌ను గొప్ప ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యంలో స్టార్ హోటల్ నిర్మాణంతోపాటు వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ బుద్ధవనం పరిసర ప్రాంతాల్లో ఆయన హార్ట్‌ఫుల్‌లెస్ (రామచంద్ర మిషన్) మార్గదర్శి కమలేష్ డి.పటేల్ (దాజీ), ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, టూరిజం, రెవెన్యూ అధికారులతో కలిసి బుద్ధవనం లే–అవుట్, విజయ విహార్ లేఔట్లను పరిశీలించారు. 274 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న బుద్ధ వనం విశేషాలను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి ప్రకాష్‌రెడ్డి, బుద్ధవనం కన్సల్టెంట్ శివనాగిరెడ్డి మంత్రికి, దాజీకి వివరించారు. అనంతరం వీరు బుద్ధవనాన్ని సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి నివాసంలో మంత్రి విలేకరులతో మాట్లాడారు. నాగార్జునసాగర్, బుద్ధవనానికి ప్రత్యేకించి శ్రీలంక, ఇతర ఆసియా ఖండాల నుంచి ఎక్కువ మంది వస్తారని, వారికి అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించాల్సి అవసరం ఉందని అన్నారు.
అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహించి వివరాలు సమర్పించాలని మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్‌ను ఆదేశించారు. నాగార్జునసాగర్‌ను ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసే దశలో హార్ట్‌ఫుల్‌లెస్ మార్గదర్శి దాజీతో కలిసి బుద్ధవనం పక్కన ఉన్న విపస్యన ధ్యాన కేంద్రం, ఇతర ప్రదేశాలను పరిశీలించామన్నారు. నాగార్జునసాగర్‌లో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా కాటేజీల నిర్మాణాన్ని చేపట్టనున్నామని, నియోజకవర్గంలో నూటికి నూరు శాతం పెద్దఎత్తున టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే కె.జయవీర్ మాట్లాడుతూ.. నాగార్జునసాగర్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. అంతకుముందు విజయవిహార్ అతిథి గృహానికి వచ్చిన మంత్రి జూపల్లికి పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి ప్రకాష్‌రెడ్డి, బుద్ధవనం ఓఎస్ డి.సూధన్‌రెడ్డి, బుద్ధిష్ట్ కన్సల్టెంట్ శివనాగిరెడ్డి, బుద్ధవనం డిజైన్ ఇన్‌చార్జ్ శ్యాంసుందర్, టూరిజం అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ఎటువంటి తప్పులు లేకుండా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల: జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ఎటువంటి తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లాలోని చిలుకవాడ, పోచమ్మ వాడ, అరవింద్ నగర్, మల్యాల మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ పరిశీలించారు. గ్రామాల్లో అధికారులు ఇచ్చిన మ్యాప్ ఆధారితంగా నాలుగు జోన్లుగా విభజించి, అధికారులు సమన్వయంతో సమగ్ర కుటుంబ సర్వేను ఎటువంటి తప్పులు లేకుండా పక్కాగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ వారికి కేటాయించిన బ్లాకులలోని ప్రతి కుటుంభానికి సంబంధించి షెడ్యుల్ పార్ట్ –వన్, టూ లలోని 75 ప్రశ్నలతో కూడిన కుటుంబ వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రతి ఇంటిలోని వారితో గౌరవంగా, హుందాగా వ్యవహరించి, ప్రతి కుటుంబం నుండి స్పష్టత కల్గిన, నిజాయితీతో కూడిన సమాధానాలను సేకరించాలని, ఈ సర్వే యొక్క ప్రధాన ఉద్దేశం పై ప్రజలకి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. ప్రభుత్వము సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్ణీత సమయము లోగా పూర్తీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు సుధన్, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, మెప్మా ఏ. ఓ. శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

**– ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి: శాయంపేట మండలం:గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు శాయంపేట మండల పరిధిలోని జోగంపల్లి, కొప్పుల, వసంతాపూర్–1 ఌ 2 సెంటర్లు, సూర్యనాయక్ తండా, కాట్రపల్లి, ప్రగతిసింగారం, పత్తిపాక, మైలారం, గట్లకానిపర్తి గ్రామాలలో ఐకేపీ, ఓడీసీయంఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ? రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2320 ఇస్తుందని, అదేవిధంగా, సాధారణ రకానికి రూ.2300 ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, క్వింటా ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజ్వల్ సీఈవో పి.రామమూర్తి మండలంలోని నూర్జహాన్ పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. ఇట్టి విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నూర్జహాన్ పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జోగంపల్లి చలివాగు ప్రాజెక్టు చెరువులో ఉచిత చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే.. శాయంపేట మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జోగంపల్లి చలివాగు ప్రాజెక్టు చెరువులో హన్మకొండ జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లలను వదిలే కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణి, కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు 72వేల ఉచిత చేప చేపలను వదిలారు. అనంతరం అక్కడ చెరువు కట్టపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మత్యకారుల ఆర్థికాభివృద్ధికి నూరు శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మత్యకారుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఉచిత చేప పిల్లలు పంపిణీ ద్వారా మత్యకారులకు ఆదాయ వనరులను మెరుగుపరుచుకోవడంతో పాటు జలాశయాలల్లో చేపల ఉత్పత్తిని పెంచేందుకు దోహదపడుతుందని అన్నారు.

# ముదిరాజులను బీసీఏ లో చేర్చండి

**నియోజకవర్గ ఇన్చార్జి జిట్టవేణి ప్రశాంత్**

గోదావరిఖని.తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బల్ల సత్తయ్య ముదిరాజ్ ఆదేశాల మేరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ తరుపున ముదిరాజ్ సమస్యల మీద ప్రాతినిధ్యం బిసి కమిషన్ చైర్మన్ కు, కులగణనకు మద్దతుగా రామగుండం నియోజకవర్గం ఇంచార్జి, అధ్యక్షులు జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రీప్రజంటేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయములో ఇవ్వడం జరిగింది. రీప్రజెంటేషన్లో ఒక అఫీడెవిట్ కూడా జతపరచడం జరిగింది.
జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ ఒక ఏడు అంశాలతో కూడిన ముదిరాజ్ (ముత్తరాశి, తెనుగు ) సమస్యల గురించి బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ ముందు మా వాదనలను వినిపించడం జరిగింది. కులగణన జరగాలి, కులగణన ద్వారా పెంచే రిజర్వేషన్లలో ముదిరాజులకు రావాల్సిన న్యాయమైన వాటా తప్పనిసరిగా కావాలని డిమాండ్ చేయడం చేయడం జరిగింది. అంతే కాకుండా ముదిరాజులు బిసి 'డి' నుండి బిసి 'ఏ'కు గతంలోనే ప్రభుత్వం హామీ ఇచ్చిందో, ఈ రోజు సుప్రీంకోర్ట్ ఆదేశాల మేరకు బిసి కమిషన్ ముందు ఈ అంశం ఉన్నది, కావునతెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ వెంటనే చర్యలు చేపట్టి మాముదిరాజ్ కులబాంధవులకు న్యాయం చేయాలనీ ఒక లెటర్ ప్యాడ్ ద్వారా వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వారు అన్నారు.

**ముదిరాజులకు ఇచ్చిన అభయ హస్తం హామీలు అమలు చేయాలి.**

1) అభయ హస్తం –కామారెడ్డి బిసి డిక్లరేషన్లో మొదటి అంశం అయిన బిసి రిజర్వేషన్ అంశానికి చర్యలు చేపట్టి కులగణన సంపూర్ణంగా పూర్తి చేసి బిసి ల రిజర్వేషన్ కూడా బిసి ల జనాభ ప్రాతిపదికన పెంచాలి. పెరిగే రిజర్వేషన్లో ముదిరాజులకు మా జనాభా ప్రకారం మా వాటా ఇవ్వవలసిందిగా కోరుచున్నాము.
2) రాబోవు స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు బిసి లకు కల్పించాలి.
3) అభయ హస్తంలో పేర్కొన్న హామీ ప్రకారం జీ.వో.15 తేది 19-02-2009 ముదిరాజ్ /ముత్తరాశి /తెనుగోళ్ళు బిసి 'డి ' నుండి బిసి 'ఏ' పునరుద్దరణ చేసి తక్షణమే దానిని బీసీ 'ఏ 'లో చేర్చడం జరగాలి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు యస్.ఎల్.సి తేదీ 11-10-2022 నాడు ఈ సమస్యను రాష్ట్ర బిసి కమిషన్ ద్వారా పరిష్కరించాడానికి జారీ చేసినందున తెలంగాణ బిసి కమిషన్ తగిన ఆదేశాలు జారీ చేసి పై హామీలు అమలు చేయవలసిందిగా కోరుచున్నాము.
4) ముదిరాజుల అభివృద్ధి కోసం మీరు ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ప్రకటించినందున ధన్యవాదములు. దానికి మా సంఖ్య పరంగా కూడా అలోచించి ప్రతి సంవత్సరానికి రూపాయలు 1000కోట్ల నిధులు కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.
5) జీ.ఓ. ఎమ్.ఎస్ నెం 98,తేదీ 22-01-1964 (రుక్రూట్మెంట్ ) జీ. ఓ. ఎమ్.ఎస్, నెం. 74, నెం 4, 6 జీ ఓ ల ప్రకారం చెరువులు, కుంటలపై, మత్స్య సంపదపై తెనుగు /ముదిరాజ్ /ముత్తరాశి, బెస్త, గంగపుత్ర, మరియు గుండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధంగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుచున్నాము.
6) తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య కో –ఆపరేటివ్ పెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్ మరియు పాలక మండలి నియమించాలి.
7) వివిధ జిల్లాలో జరిపిన, జరుగుతున్న మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అడహాక్ కమిటీ మరియు కమిటీ ఎన్నికలు నిర్వహించాలి అని వారు అన్నారు.
అలాగే ఈ కార్యక్రమములో రామగుండం నియోజకవర్గం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్, 8వ కాలనీ పట్టణ అధ్యక్షులు మేడి సదయ్య ముదిరాజ్ , రామగుండం నియోజకవర్గం యూత్ ఇంచార్జి చిట్టవేణి వేణు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# "హాస్టళ్ళలో చదివే విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచడం పట్ల హర్షం

**– ఇది విద్యార్థుల పోరాట విజయం**

**– బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య**

హైద్రాబాద్ నవంబర్ 2: ,రాష్ట్రంలోని హాస్టళ్ళ, గురుకుల పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలను పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాం. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి – ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. బిసి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఈ పెంపుదల గతం కంటే మంచిగా ఉంది అన్నారు. గురుకులాలు మరియు హాస్టళ్ళలో చదువుకొని 8 లక్షల 50వేల మంది విద్యార్థులకు ఈ పెంపుదల ప్రయోజనం చేకూర్చుతుందన్నారు. కాలేజీ హాస్టళ్ళకు 1500 నుండి 2100, గురుకుల పోస్టళ్ళలో 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు 950 నుండి 1330, 8వ తరగతి నుండి 10వ తరగతి కి 1100 నుండి 1540 పెంచారు. అదే విధంగా కాస్మోటిక్ చార్జీలు పెంపుదల పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేసారు. మంచిగా మెనూ తయారు చేసి పౌష్టిక ఆహారం పెట్టాలన్నారు.రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు, 321 బీసీ గురుకుల పాఠశాలలకు ఒకదానికి కూడా సొంత భవనాలు లేవు. కేటాయించిన ప్రభుత్వ స్థలాలను కూడా ప్రైవేటు సంస్థలకు, వ్యక్తులకు అధికారులు లంచాలు తిని దారదత్తం చేస్తున్నారు. దొరల కార్లు వెళ్లడానికి మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, కోకా పేట్ లో ప్లై ఓవర్లు, స్కై ఓవర్స్ ను వేలకోట్ల రూపాయలతో వెచ్చించి కడుతున్నారు. కానీ చదువుకొని భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ లు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు కావల సిన విద్యార్థులను బందెల దొడ్డిలో పశువులను తొలినట్లు ఒక్కొక్క రూంలో 20 నుంచి 50 మందిని వుంచుతున్నారు. భవిష్యత్ దెబ్బ తీస్తున్నారు. చదువు దెబ్బ తింటుంది. ఆరోగ్యం దెబ్బ తింటుంది. అందుకే సొంత భవనాలు నిర్మించాలని కోరారు.

**మంచి భోజనం పెట్టాలి:** హాస్టల్ విద్యార్థుల మెస్స్ చార్జీలు పెంచినందు వలన వారికి పాట మెనూ ప్రకారం కాకుండా పోషక పదార్థాలు గల ఆహారం పెట్టాలని కృష్ణయ్య కోరారు.అలాగే కాలేజి హాస్టల్ విద్యార్థులకు కూడా నెలకు 500 ప్యాకెట్ మని ఇవ్వాలని కోరారు.ఈ సమావేశం లో బిసి సంక్షేమ సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల సుధాకర్ ముదిరాజ్, బి.సి.విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పౌరసరఫరాల వ్యవస్థను సరళీకృతం చేస్తాం

**– కేంద్ర ఆహార, పౌరసరఫరాలశాఖ కార్యదర్శి సంజీవ్ చోప్రా**



హైదరాబాద్: పౌరసరఫరాల వ్యవస్థను సరళీకృతం చేయనున్నట్టు కేంద్ర ఆహార, పౌరసరఫరాలశాఖ కార్యదర్శి సంజీవ్ చోప్రా తెలిపారు. ఆయన హైదరాబాద్‌లో రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఆ శాఖ కమిషనర్ డీ.ఎస్.చౌహాన్‌తో భేటీ అయ్యారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవస్థాగత మార్పులు స్ఫూర్తిదాయకమని తెలిపారు. వ్యవస్థను మెరుగు పరిచడంలో కేంద్రం అండగా ఉంటుందని హామి ఇచ్చారు. ఇతర రాష్ట్రాలకు తెలంగాణా రాష్ట్రం రోల్‌మోడల్‌గా నిలుస్తోందని కొనియాడారు. రాష్ట్రంలో జనపోషణ కేంద్రాల పని తీరు భేష్ అంటూ ప్రశంసించారు. రేషన్‌డీలర్ల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. వారి పనితీరుపై తెల్లరేషన్ కార్డు దారులు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. బియ్యం, గోధుమల సరఫరాలో నాణ్యత పరిణామాలు పాటిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో చౌక ధరల డీలర్ల ఆదాయం సగటున రూ. 30 వేలు ఉందనీ, విక్రయాలను పెంచుకుంటే రూ.లక్ష దాకా ఆదాయముంటుందని చెప్పారు. రాష్ట్రంలో తొలిసారిగా పర్యటిం చిన చోప్రా పౌర సరఫరాల కార్యాలయం సందర్శించి, ధాన్యం కొనుగోలు వ్యవస్థాగత మార్పులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. హైదరాబాద్ ఏ.జీ కాలనిలో చౌక ధరల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ వినియోగదారులకు పంపిణీ చేస్తున్న బియ్యం, గోధుమల నాణ్యతను పరిశీలించారు. డీలర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిత్యావసర సరుకుల పంపిణీపై తెల్లరేషన్ కార్డుదారులతో ముఖాముఖి జరిపారు. తెలంగాణా ప్రభుత్వం దాన్యంకొనుగోలు అంశంలో తీసుకొచ్చిన వ్యవస్థాగత మార్పు లు బాగున్నాయంటూ అభినందించారు. ఇతర రాష్ట్రాలకు తెలంగాణా ప్రభు త్వం తీసుకొచ్చిన మార్పులు రోల్‌మోడల్‌గా ఉండేందుకు కేంద్రం దోహద దప దుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి రాష్ట్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళు,, అందులో తీసుకొచ్చిన వ్యవస్థాగత మార్పులను వివరించారు.

# తెలంగాణలోనూ గడబిడగా గాలి

హైదరాబాద్: ముక్కు మూసుకుంటే ప్రాణం పోతుందో లేదో కానీ గట్టిగా గాలి పీలిస్తే లైఫ్‌కు రిస్కే. వెన్నుపోటు అక్కర్లేదు. డైరెక్ట్‌గా పొగపోటే. ఢిల్లీలోనే కాదు తెలంగాణలోనూ గాలి ఓ రేంజ్‌లో గడబిడ చేస్తోంది. హైదరాబాద్, వరంగల్ సహా పది జిల్లాల్లో ఎయిర్ క్వాలీటీ ఇండెక్స్‌డేంజర్ బెల్స్ మోగిస్తోంది. వృద్ధాలకు మంట.. ప్రాణాలకు పొగ. కాలుష్య రాజధానిగా ఢిల్లీ ఆరోగ్యం మసకబారుతోంది. హర్యానా , పంజాబ్ సాగు వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో పొగ మేఘాలు ఢిల్లీపై పంజా విసరుతున్నాయి. ఢిల్లీ సహా పరిసర ప్రాంతాల్లో ఎయిర్ క్వాలీటీ ఇండెక్స్ ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. కట్ చేస్తే ఇక తెలంగాణలో సైతం అదే దుస్థితి రాబోతుందా? చాపకింద నీరులా కాదు.. గాలి చాటున గత్తర దూసుకు వస్తోందని ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ లెక్కలు హెచ్చరిస్తున్నాయి. ఒకవైపు చూస్తే నగరం విస్తరిస్తోంది. రెండో వైపు చూడకపోతే నగరం ఖచ్చితంగా నరకంగా మారే ప్రమాదం వుంది. గాలి నాణ్యతకు సంబంధించి వివిధ సంస్థల అధ్యయనంలో సంచలనాలు వెలుగుచూశాయి .హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాలు సహా వరంగల్, నిజామాబాద్‌లో ఎయిర్ క్వాలిటీ ప్రమాదకర స్థాయిలో తగ్గుతోంది. గ్రేటర్ హైదరాబాద్‌లో ఏక్యూఐ 128 ఉండగా, పార్టిక్యులేట్మ్యాటర్ స్థాయి 2.5 గ్రాములు ఉంది. వరంగల్‌లో అత్యధికంగా ఏక్యూఐ 143 ఉండగా, పీఎం 2.5 స్థాయిలు క్యూబిక్ మీటర్ గాలిలో 59 మైక్రోగ్రాముల మేర నమోదయింది. స్థాయి 50 దాటిందంటే..గాలి గాడి తప్పినట్టే. తెలంగాణలో ఇప్పుడు చాలా చోట్ల 100 నుంచి 150 మార్క్‌ను టచ్ చేసింది. ఏక్యూఐ స్థాయి 50 నుంచి 100 మధ్య ఉంటే గాలి నాణ్యత పూర్క్వాలిటీ , 100 నుంచి 150 వరకుంటే 'అన్హెల్దీ', 150 నుంచి 200 రికార్డయితే డేంజర్.. ఇక ఏక్యూఐ మూడు వందల రేంజ్‌లోకి వెళ్లింది ఇక ప్రాణాలకు మూడినట్టే. 300 ప్లస్ రికార్డయితే పరిస్థితి యమ డేంజర్ . ఢిల్లీ తరహాలో కాదు కానీ తాజా గణాంకాల ప్రకారం తెలంగాణలోనూ ఎయిర్ పొల్యూషన్ డేంజర్ బెల్స్ మోగిస్తోంది. వాహనాలు ? పరిశ్రమలు ఇప్పటికే పొగ పెడుతుంటే ..దీపావళి బాణా సంచాతో గండానికి మరింత సెగ వేసినట్టయింది. గాలి కలుషితమైతే శ్వాస సంబంధ వ్యాధులు సహా హార్ట్ స్ట్రోక్స్ పెరిగే అవకాశం వుంటుంది. సైలెంట్ కిల్లర్‌లా దూసుకు వస్తున్న కాలుష్యానికి కళ్లెం వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. కుదిరితే కాలుష్య నియంత్రణకు సహకరించాలి. వ్యక్తిగతంగా ప్రాణాలు కాపాడుకోవాలంటే కరోనా రూల్ పాటించాలి. మాస్క్ ధరించడం మంచిదంటున్నారు నిపుణులు. గాలే కదా అని లైట్‌గా తీస్కొంటే. లైఫ్ పొగచూరిపోవడం ఖాయం.జర భద్రం బికేర్ ఫుల్.

# ఢిల్లీని ముంచేసిన పొగ మంచు

న్యూఢిల్లీ: దేశరాజధాని ఢిల్లీలో దీపావళి వేడుకల తరవాత గాలి కాలుష్యం మరింత పెరిగిపోయింది. సాధారణ సమయాల్లోనే ఇక్కడ కాలుష్యం ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రోడ్డుపై వాహనాలు కూడా కనిపించకుండా దట్టంగా కాలుష్యంతో నిండిపోతుంది. ఇక దీపావళి వచ్చిందంటే ఢిల్లీ కాలుష్యంతో నిండిపోవాల్సిందే. ప్రతి ఏడాది పండుగ ముందే ప్రభుత్వం దీనిపై హెచ్చరికలు కూడా జారీ చేస్తుంది. క్రాకర్స్ పేల్చడంపై నిషేదం విధిస్తుంది. ఈ ఏడాది కూడా ప్రభుత్వం రాజధాని నగరంలో క్రాకర్స్ పేల్చడంపై నిషేదం విధించింది. వచ్చే ఏడాది జనవరి 1 వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని ప్రకటించింది.కానీ ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కూడా ప్రభుత్వ ఆదేశాలను ప్రజలు లెక్క చేయలేదు. ప్రాణాలకంటే తాత్కాలిక సంబురాలే ముఖ్యం అనుకున్నారో ఏమో కానీ ఇష్టానుసారంగా టపాకాయాలు పేల్చేశారు. ఫలితంగా వాటి వల్ల వచ్చిన దుమ్ము దూళికి గాలి నాణ్యత మరింత దిగజారడంతో రాజధానిలో పొగమంచు కమ్ముకుంది. ఈ నేపథ్యంలో ఉదయం 7 గంటలకు 361 ఏక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) నమోదైంది. నిన్న 328 ఏక్యూఈ ఉండగా ఈరోజు ఉదయం వరకు అది గణనీయంగా పెరిగింది. దీంతో మళ్లీ నగరంలో రోడ్డుపై వాహనాలు కనిపించని పరిస్థితులు నెలకొన్నాయి.సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్ట్ డేటా ప్రకారంగా గత కొన్నేళ్లుగా దీపావళి తరవాత ఢిల్లీలో కాల్యుష్యం పెరిగిపోతుంది. ఈ డేటా ప్రకారంగా 2023లో దీపావళి రోజున 218 ఏక్యూఐగా నమోదైంది, 2022లో 312, 2021లో 382, 2020లో 414, 2019లో 337, 2018లో 281, 2017లో 431ఏక్యూఐగా నమోదైంది. మరోవైపు ఈ ఏడాది నగరంలోని చాలా ప్రాంతల్లో గాలి నాణ్యత 380 ఏక్యూఐ కంటే ఎక్కువగా నమోదైనట్టు తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో ఏకంగా 400 దగ్గరకు చేరుకుంది. ఆర్కే పురంలో 398 ఏక్యూఐ నమోదైనట్టు సీపీసీబీ డేటా చెబుతోంది. అదే విధంగా ఢిల్లీలోని ఆనంద్ విహార్‌లో 395, అశోక్ విహార్‌లో387, బురారీ క్రాసింగ్ ప్రాంతంలో 395, చాందినీ చౌక్ 337, ద్వారక సెక్టార్ వద్ద 376గా ఎయిర్ క్వాలిటీ నమోదైంది.

# హోంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం

**- యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యం**
**-హోం గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమే**
**- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**



సిద్దిపేట: సిద్దిపేట పోలీసు కమిషనర్ అనురాధ కమిషనరేట్ లో హోం గార్డ్స్ లో భేటీ అయ్యారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. హోంగార్డ్ సిబ్బందికి యూనిఫామ్ అలవెన్స్ త్వరలో అందజేస్తామని తెలిపారు. మరియు రైన్ కోట్స్ హెల్త్ కార్డు, గురించి పై అధికారులకు ప్రపోజల్స్ పంపించడం జరిగింది త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు. యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. హోంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ప్రతి శనివారం పెరేడ్ నిర్వహించినప్పుడు మీ సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ఇక ముందు కూడా ఇదే అదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని గుర్తించి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదని, డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. మీమీ సమస్యలు ఏమైనా ఉంటే వారి అధికారులకు, ఏఆర్ అడిషనల్ డీసీపీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఆర్ఎస్ఐ, లేదా సిపి కార్యాలయానికి వచ్చి నేరుగా తెలపాలని సూచించారు. ఈ దర్బార్ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, ధరణి కుమార్, ఆర్ఎస్ఐ బాలకృష్ణ, హోంగార్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లాలో ఉన్న హోంగార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మందు బాబులకు బ్యాడ్ న్యూస్

**మరో రూ.1000 కోట్ల ఆదాయం లక్ష్యం**

హైదరాబాద్: ఎక్కువ మద్యం విక్రయాలు జరిగిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఈ క్రమంలో తెలంగాణలో మందు బాబులకు భారీ షాక్ తగలనుంది. రాష్ట్రంలో త్వరలో మద్యం ధరలు పెంచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. వైరల్ అవుతున్న సమాచారం ప్రకారం.. ఒక్కో బీరు బాటిల్ పై దాదాపు రూ.20 వరకు ధర పెరగనుంది. లిక్కర్ బాటిల్స్ పై రూ.20 నుంచి 70 రూపాయల వరకు పెంచేందుకు రాష్ట్ర ఆబ్కారీ శాఖ కసరత్తు చేపట్టింది. కొత్తగా పెరగనున్న మద్యం ధరలతో రాష్ట్ర ప్రభుత్వానికి నెలకు రూ.1000 కోట్ల వరకు అదనపు ఆదాయం చేకూర్చడానికి ఎక్సైజ్ శాఖ ప్లాన్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూర్చాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల మంత్రులకు, పలు శాఖల ఉన్నతాధికారులకు సూచించారు. ఈ క్రమంలో రాష్ట్రానికి అధిక ఆర్థిక వనరుగా ఉన్న మద్యంపై ఆదాయం ఆర్జించడానికి ఎక్సైజ్ శాఖ సన్నద్ధమైంది. దాంతో బీర్లు, లిక్కర్ బాటిల్ పై కనీసం రూ.20 నుంచి ధరలు పెంచడానికి ప్రయత్నాలు చేపట్టారు. ఈ ప్రతిపాదన సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళితే ఆయన నిర్ణయం తీసుకోనున్నారు. ఆయన ఏమైనా సూచనలు చేస్తే ఎక్సైజ్ శాఖ ధరల్లో స్వల్ప మార్పులు చేర్పులు చేసిన అనంతరం తెలంగాణలో మద్యం ధరలు పెరగనున్నాయి. దేశంలో మద్యం విక్రయాలలో తెలంగాణ అగ్ర స్థానంలో నిలిచింది. ఢిల్లీలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ పాలసీ చేపట్టిన సర్వేలో తెలంగాణలో గత ఏడాది అత్యధిక మద్యం విక్రయాలు జరిగాయి. తెలంగాణలో గతేడాది రాష్ట్రంలో మద్యం కోసం సగటున ఒక వ్యక్తి రూ.1,623 ఖర్చు చేశారు. ఈ జాబితాలో మరో తెలుగు రాష్ట్రం రెండో స్థానంలో నిలిచింది. ఏపీలో మద్యం కోసం ఒక వ్యక్తి సగటున రూ.1,306 ఖర్చు చేశారు. పంజాబ్ లో రూ.1,245 ఖర్చు పెట్టగా, ఛత్తీస్ గఢ్ లో ఒక్కో వ్యక్తి మద్యంపై రూ.1,227 ఖర్చు చేసినట్లు ఔఖఈఖ సర్వేలో పేర్కొంది.

# ప్రలోబాలకు లోనై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

**హోంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం**
**పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్**

రామగుండం: పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో లో కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఎఆర్, స్పెషల్ పార్టీ, వివిధ వింగ్స్ సిబ్బంది మరియు కమిషనరేట్ పరిధి హోం గార్డ్ సిబ్బంది తో నిర్వహించిన దర్బార్ కు హాజరై సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ఎవరైనా సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని తెలిపారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నిబంధాలు అధికారం చేస్తే భవిష్యత్తులో శాఖ పరమైన ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ లలో 494 మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారని, పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదని, డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. కొంతమంది వారి స్వలాభం కోసం మిమ్మల్ని ప్రలోబాలకు గురిచేస్తే యూనిఫాం సర్వీ?సలో ఉండి నిరసనలు చేయవద్దని క్రమశిక్షణ కలిగి పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. మీమీ సమస్యలు ఏమైనా ఉంటే వారి అధికారులకు/ఏసిపి లకు /డిసిపిలకు లేదా సిపి కార్యాలయం కు నేరుగా వచ్చి తెలపాలని సూచించారు. పోలీస్ శాఖకు మచ్చ తెచ్చే విధంగా వ్యవహరించకూడదని కోరారు. మీ సమయాలు ఏమైనా ఉంటె రిపోర్టు రూపంలో ఉన్నతాధికారులకు పంపుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ , ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎ ఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్ రావు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పి సి ఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్,శ్రీధర్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్, ఆర్ఐ మల్లేశం, సంపత్, ఎస్ఐ లు, సిబ్బంది, హోం గార్డ్స్ పాల్గొన్నారు.

# మల్లారెడ్డికి గ్రౌండ్ సెట్ అయినట్టేనా..?



హైదరాబాద్: హైడ్రా గుబులు పుట్టిస్తోంది. ఆస్తులు కాపాడుకోవాలని తపన వెంటాడుతోంది. అందుకే మీ చెంత చేరిపోతానంటూ ఓపెన్ ఆఫర్ ఇచ్చేశారు మల్లారెడ్డి. కానీ హస్తం పార్టీ నో చెప్పేసింది. నాలుగు రోజులు వెయిట్ చేశారు. మనవరాలి పెండ్లి ఆహ్వాన పత్రికతో అందరినీ బుట్టలో పడేశారు. కారు దిగేందుకు రెడీ అయ్యారు. గతంలోనే హస్తంకు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు మల్లన్న ప్రయత్నించినా కుదరలేదు. ప్రస్తుత పరిస్థితులు మల్లన్నను కాంగ్రెస్‌కు దగ్గర చేసేలా కనిపిస్తున్నాయట. మల్లారెడ్డి మనవరాలి పెళ్లికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లడం చూస్తుంటే అంతా సెట్ అయిందని..జాయినింగే ఆలస్యమన్న చర్చ జరుగుతోంది. అంతేకాదు మర్రి రాజశేఖర్ రెడ్డి కూతురు పెళ్లిలో సీఎం రేవంత్ చేసిన హడావుడి, కుటుంబ సభ్యుల నుంచి మొదలు చిన్న పిల్లల వరకు రేవంత్ కాళ్లు మొక్కించి ఆశీర్వాదం ఇప్పించడం చూస్తోంటే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఏదో తేడా కొడుతుందన్న టాక్ వినిపిస్తోంది. లేటెస్ట్ డెవలప్‌మెంట్ చూస్తుంటే మల్లారెడ్డి ఃఖీను వీడబోతున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఆయనతో పాటు ఆయన అల్లుడు, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కూడా మామతో పాటు కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు టాక్. బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైన కొత్తలోనే మల్లారెడ్డి అల్లుడితో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరాలని ప్రయత్నించినా సీఎం రేవంత్ రెడ్డి అంత సముఖత చూపలేదని తెలుస్తోందిచేసేదేం లేక ఇన్నాళ్లు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ వస్తున్నారట మామా అల్లుళ్లు. ఇంతలో హైడ్రా ప్రభావంతో మల్లారెడ్డితో పాటు ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి విద్యా సంస్థలు ఇబ్బందులు వచ్చిపడ్డాయి. ఈ క్రమంలో మరోసారి కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రతిపాదనను సీఎం రేవంత్ ముందుంచారట మల్లారెడ్డి. ఇందుకు తన మనవరాలి పెళ్లికి ఆహ్వానించే సందర్భాన్ని వాడకున్నారట. మర్రి రాజశేఖర్ రెడ్డి కూతురు పెళ్లి కార్డు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి వెళ్లినప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరే అంశాన్ని లేవనెత్తారట మామా అల్లుళ్లు. అందుకు సీఎం కూడా ఓకే చెప్పారని టాక్ వినిపిస్తోంది. ఈ క్రమంలోనే ఆదివారం శంషాబాద్‌లో జరిగిన మల్లారెడ్డి మనవరాలి పెళ్లికి సీఎం రేవంత్ హాజరయ్యారని చెబుతున్నారు. అంతేకాదు పెళ్లి వేడుకలో రేవంత్ రెడ్డి బాగా సందడి చేశారు. మల్లారెడ్డి దగ్గరుండి తమ కుటుంబ సభ్యులను రేవంత్‌కు పరిచయం చేశారు. అంతే కాదు టీనేజర్స్ నుంచి మొదలు చిన్న పిల్లల వరకు అందరితో సీఎం రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కించి ఆశీర్వాదం ఇప్పించారు మల్లారెడ్డి. పేరు పేరునా ఫ్యామిలీ మెంబర్స్ అందరితో సీఎం ఫోటోలకు పోజులిచ్చారు. ఇదంతా చూస్తోంటే పెళ్లి ఆహ్వాన రాయభారం వర్క్ అవుట్ అయినట్టేనన్న చర్చ మొదలైంది. అందుకు అనుగుణంగానే సీఎం రేవంత్ రెడ్డి కూడా మల్లారెడ్డి మనవరాలి పెళ్లికి రావడంతో అంతా సెట్ అయిందని చెబుతున్నారు. ఏ క్షణంలోనైనా మల్లారెడ్డితో పాటు ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందంటున్నారు. త్వరలోనే ఉఊఓఅ ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లో పార్టీ బలం పెంచుకోవడం కోసం మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారన్న వాదన వినిపిస్తోంది. గత కొన్ని రోజులుగా మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డిలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారట. పది రోజుల కింద గ్రేటర్ ఎమ్మెల్యేల సమావేశానికి స్వయంగా కేటీఆర్ ఫోన్ చేసినా మామా అల్లుళ్లు పెళ్లి పనుల పేరుతో డుమ్మా కొట్టారని తెలుస్తోంది. ఇదంతా చూస్తుంటే ఏదో తేడా కొడుతుందని బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# క్రాస్ రోడ్స్ లో జహీరాబాద్ లీడర్స్



మెదక్: మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం.. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. బగారెడ్డి , గీతారెడ్డిలాంటి హేమాహేమిలు ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను తిరుగులేని శక్తిగా నిలిపారు. బాగారెడ్డి మరణం తర్వాత.. గీతారెడ్డితో పాటు దివంగత ఫరీదుద్దీన్.. నియోజకవర్గంపై పార్టీ పట్టు సడలకుండా కాపాడారు. 2018లో గీతారెడ్డి ఓటమితో కాంగ్రెస్ ప్రాబల్యం తగ్గిపోతూ వస్తోంది. వరుసగా రెండుసార్లు బీఆర్ఎస్ విజయం సాధించింది. 2023 ఎన్నికల్లో గీతారెడ్డి పోటీకి దూరంగా ఉన్నారు. దీంతో మాజీ మంత్రి చంద్రశేఖర్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. 12వేలకు పైగా ఓట్ల తేడాతో.. బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్ రావు చేతిలో ఓడిపోయారు. గీతారెడ్డి దూరంగా ఉండడం.. చంద్రశేఖర్‌కు నియోజకవర్గ పార్టీ శ్రేణులపై పట్టు లేకపోవడంతో.. జహీరాబాద్‌లో కాంగ్రెస్‌కు కొత్త నాయకుడి అవసరం ఏర్పడిందనే టాక్ నడుస్తోంది. 2018 ఎన్నికల్లో ఓటమి తర్వాత.. గీతారెడ్డి నియోజవర్గానికి రావడమే తగ్గించారు. వయోభారం, అనారోగ్య సమస్యలతో 2023 ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారు. జహీరాబాద్ ఎంపీపీగా ఉన్న గిరిధర్ రెడ్డి.. పార్టీని నడిపిస్తూ వచ్చారు. గత ఎన్నికల్లో చంద్రశేఖర్‌కు గిరిధర్ రెడ్డి వర్గం గట్టిగానే సపోర్ట్ చేసినా.. గీతారెడ్డి వర్గం నుంచి మాత్రం ఎలాంటి సహకారం అందలేదని తెలుస్తోంది. చంద్రశేఖర్ కోసం గీతారెడ్డి కనీసం ప్రచారం కూడా చేయలేకపోయారు. దీంతో గెలవాల్సిన సీటు కాస్త బిఆర్ఎస్ ఖాతాలోకి వెళ్లిపోయిందనే చర్చ నడుస్తోంది. ఇక అసెంబ్లీ ఎన్నికల తర్వాత గీతారెడ్డి జహీరాబాద్‌కు వచ్చిందే లేదు. దీంతో ఆమె జహీరాబాద్‌కు దాదాపు దూరం అయినట్లే అనే చర్చ జరుగుతోంది. ఇక కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా.. చంద్రశేఖర్‌కు ఏ పదవి దక్కలేదు. గిరిధర్ రెడ్డికి మాత్రం సెట్విన్ చైర్మన్ పదవి ఇచ్చారు. ఇప్పుడు జహీరాబాద్ నుంచి స్ట్రాంగ్ లీడర్ కావాలని హస్తం పార్టీ భావిస్తోంది. దీనికోసం రకరకాల ఆప్షన్లు సెర్చ్ చేస్తోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన మాణిక్‌రావును కాంగ్రెస్‌లో చేర్చుకొని.. పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని హైకమాండ్ ఆలోచిస్తోంది. మాణిక్ రావు కూడా పార్టీ మారే ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. వరుసగా రెండుసార్లు గెలిచిన మాణిక్ రావును పార్టీలో చేర్చుకోవడంపై.. గిరిధర్ రెడ్డి వ్యతిరేకతేమీ చెప్పడం లేదు. ఐతే చంద్రశేఖర్‌ను పార్టీలోకి తీసుకుంటే.. తన భవిష్యత్‌పై దెబ్బపడుతుందని.. చంద్రశేఖర్ బెంగలో ఉన్నట్లు సమాచారంఇక అటు జహీరాబాద్‌కు దూరంగా ఉంటున్న గీతారెడ్డి.. గాంధీ భవన్‌తో మాత్రం టచ్‌లో ఉన్నారు. మాణిక్‌రావును పార్టీలోకి ఆహ్వానించడంలో.. గీతారెడ్డిని పరిగణనలోకి తీసుకోవడంతో పాటు.. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ అభిప్రాయం తీసుకుంటారు. ఆయన గ్రీన్‌సిగ్నల్ ఇస్తే.. మాణిక్‌రావు రూట్ క్లియర్. ఐతే అదే జరిగితే.. చంద్రశేఖర్‌కు గడ్డపరిస్తితులు తప్పవు. సొంత నియోజకవర్గాన్ని వీడి జహీరాబాద్‌కు వచ్చిన చంద్రశేఖర్‌కు రాజకీయంగా సంకట పరిస్థితి ఎదురయ్యే చాన్స్ ఉంది. దీంతో జహీరాబాద్ రాజకీయంలో ఏం జరగబోతుందనే ఆసక్తి ప్రతీ ఒక్కరిలో కనిపిస్తోంది.

# పైనో రైలు...కిందో రైలు...

వరంగల్: దేశ రాజధాని ఢిల్లీ వైపు నుంచి వచ్చే రైలు మార్గం వడ్డేపల్లి చెరువు దగ్గరకు రాగానే వై ఆకారంలో రెండుగా చీలిపోతుంది. ఒకవైపు వెళ్తే కాజీపేట మార్గం. ఇది కిలోమీటరు దూరం. మరోవైపు వెళ్తే వరంగల్ స్టేషన్. ఇది 10 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఢిల్లీ - సికింద్రాబాద్ రైళ్లు కాజీపేట మీదుగా.. ఢిల్లీ - విజయవాడ మార్గంలోని రైళ్లు వరంగల్ రైల్వే స్టేషన్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి. మూడు వైపులా రైళ్ల రాకపోకలతో వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో రైల్వే ట్రాక్ రద్దీగా మారుతుంది. రద్దీ సమస్యను తగ్గించడానికి రైల్వేశాఖ వినూత్నంగా ఆలోచించింది. రైల్ అండర్ రైల్ వంతెన నిర్మాణం చేపట్టింది. రూ.125 కోట్ల వ్యయంతో, 21.47 కి.మీ. మేరకు భూగర్భ మార్గాన్ని నిర్మిస్తున్నారు. కోమటిపల్లి నుండి వడ్డేపల్లి చెరువు వరకు, భూగర్భంలో 340 మీటర్ల మేర సొరంగ మార్గాన్ని నిర్మిస్తున్నారు. కోమటిపల్లి దగ్గర భూఊపరితలం నుండి రైలు మెల్లమెల్లగా కిందికి దిగుతుంది. అండర్‌గ్రౌండ్‌లో సుమారు 340 మీటర్లు ప్రయాణం చేసి, ఆ తర్వాత మెల్లమెల్లగా పైకి వెళ్తూ వడ్డేపల్లి చెరువు దగ్గర భూ ఉపరితలానికి చేరుకుంటుంది. ఈ బైపాస్ పూర్తయితే హసన్‌పర్తి రోడ్ నుంచి అటు వరంగల్ వైపు, ఇటు కాజీపేట వైపు రైళ్లను ఒకేసారి పంపించొచ్చని అధికారులు తెలిపారు. బల్లార్షా నుంచి కాజీపేట, వరంగల్ వైపు వచ్చే రైళ్లకు క్రాసింగ్ సమస్యలు తీరిపోతాయని రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ బైపాస్ నిర్మాణం అద్భుతంగా ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. ఈ నిర్మాణాన్ని చూడటానికి త్రినగరి ప్రజలు వస్తున్నారు. ఒకేసారి పైనొక రైలు.. కిందకొ రైలు వెళ్తుంటే చూసి ఆశ్చర్యపోతున్నారు. ప్రస్తుతం ట్రైయల్ రన్ నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఇది అందుబాటులోకి రానుంది.

# తెలంగాణలో రెడ్ బుక్, బ్లాక్ బుక్ పాలిటిక్స్

హైదరాబాద్: బ్లాక్ బుక్, రెడ్ డైరీ, రెడ్ బుక్ ఈ పదాలు ఇప్పుడు తెలంగాణలో ఎక్కువగా వినిపిస్తున్నాయి. మీ పేర్లు రాసుకుంటున్నాం.. అధికారంలోకి వచ్చాక అంతు తెలుస్తామంటూ బ్లాక్ బుక్, రెడ్ డైరీలను చూపిస్తున్నారు. ఇంతకీ ఎవరి పేర్లు రాస్తున్నారు.. రాసుకతిని ఏం చేయబోతున్నారు? అన్నదీ రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఏపీ ఎన్నికలకు ముందు టీడీపీ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత మంత్రి నారా లోకేష్ ప్రతిసారీ మాట్లాడుతూ రెడ్ డైరీ ప్రస్తావించారు. అధికారుల పేర్లు రాసుకుంటున్నాను అధికారంలోకి వచ్చాక సంగతి చెప్తాను అంటూ ప్రతిసారి స్టేట్‌మెంట్ ఇచ్చాడు నారా లోకేష్. ఇప్పుడు తెలంగాణలో తాజాగా అలాంటి హెచ్చరికలు వినిపిస్తున్నాయి. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బ్లాక్ బుక్ అంటూ తెలంగాణలో ఈ కాన్సెప్ట్ మొదలుపెట్టాడు. ప్రతి ప్రెస్ మీట్‌లోనూ బ్లాక్ బుక్ చూపించి అధికారులకు వార్నింగ్ ఇస్తున్నాడు. మొదటగా హుజూరాబాద్ ఆర్టీఏ అధికారులు, హుజూరాబాద్ ఎంఈవో, ఇలా కొంతమంది పోలీసు అధికారుల పేర్లు రాసుకున్నాను అంటూ ప్రకటించారు. తన ఇంటిపై దాడి జరిగినప్పుడు ఏ పోలీస్ అధికారులు ప్రత్యర్థులకు సహకరించారో వారి పేర్లను నోట్ చేసుకున్నాను అంటూ చెప్పుకొచ్చారు. ఇక తాజాగా తనపై డ్రగ్స్ కేసులో ఇరికించే కుట్ర జరిగిందని, అందుకు సహకరించిన పోలీసు అధికారుల పేర్లను మరోసారి బ్లాక్ బుక్ లో రాసుకున్నాను అంటూ చెప్పారు. వచ్చే ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీ అని, అధికారంలోకి వచ్చిన తర్వాత బ్లాక్ బుక్ లో ఉన్న పేర్లు ఉన్నవారికి అన్ని బ్లాక్ డేస్ అంటూ చెప్పారు.

ఇక మాజీ మంత్రి హరీష్ రావు కూడా వనపర్తి రైతు ధర్నాలో మాట్లాడుతూ.. అత్యుత్సాహం చూపిస్తున్న పోలీస్ అధికారుల పేర్లను తాను రెడ్ డైరీలో రాసుకుంటున్నాను అంటూ బహిరంగ వేదికపైనే చెప్పారు. అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కరినీ వదిలిపెట్టం అన్నారు హరీష్ రావు. ఇదే బీఆర్ఎస్ పార్టీలోని ఇంకొంతమంది నేతలు రెడ్ బుక్ లో ఓవరాక్షన్ చేస్తున్న ఆఫీసర్ల పేర్లు రాసుకుంటున్నామంటూ చెబుతున్నారు. ఇంతకీ ఈ ప్రకటనలు దేనికి సంకేతం..అయితే అధికారులను బెదిరించడానికా అంటే కాదని ఇంటర్నల్‌గా చెప్తున్నారు ప్రతిపక్ష నేతలు. కింద స్థాయి కేడర్ కి, కార్యకర్తలకి ధైర్యం నింపడం కోసమే ఇలాంటి టెక్నిక్స్ వాడుతామని అంటున్నారు. దాంతోపాటు అధికారులను కొంత భయం ఉంటుంది.. ప్రభుత్వాలు మారితే ఇబ్బందులు ఎదుర్కొంటామని సంకేతాలు ఉంటాయని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్లో రెడ్ బుక్ లో పేర్లు బయటకు రాకపోయినా కొంతమంది అధికారులు ఇప్పుడు పడుతున్న ఇబ్బందుల ఇందుకు ఉదాహరణ అని చెప్తున్నారు బీఆర్ఎస్ నేతలు. అక్కడ ఐఏఎస్, ఐపీఎస్ నేతలు కేసుల్లో ఇరుక్కుని పడుతున్న కష్టాలను చూసైనా తెలంగాణలో ఉన్న అధికారులు మారాలని కోరుతున్నారు.

# నూరు శాతం ఖచ్చితత్వంతో సమగ్ర సర్వే ను పక్కాగా చేపట్టాలి

రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్

హైదరాబాద్: నూరు శాతం ఖచ్చితత్వంతో సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్రంగా చేపట్టాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్ సూచించారు. ఖైరతాబాద్ జోన్ లో చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సూపర్ వైజర్ లు,ఎన్యూమరేటర్లకు బంజారాహిల్స్ లోని గౌరీశంకర్ కమ్యూనిటీ హాల్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి ఎం.దానకిషోర్ మాట్లాడుతూ... నవంబర్ 6 నుంచి ప్రారంభమయ్యే సర్వేలోవివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. గ్రేటర్ పరిధిలో సర్వేను చేపట్టేందుకు 21 వేల మంది ఎన్యూమరేటర్లను వినియోగించు కుంటున్నామన్నారు. ఆర్పీ లను కూడా సర్వే లో భాగం చేశామన్నారు. సర్వేను పకడ్బందీగా చేపట్టేందుకు ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ను నియమిం చామని చెప్పారు. ఏమైనా సందేహాలు ఉంటే సూపర్ వైజర్ లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు చిట్టచివరి పేదవారికి చేరేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. సర్వే వివరాలు నిక్కచ్చిగా నమోదు చేసేందుకు వీలుగా క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టే ముందు ప్రతి ఎన్యూమరేటర్ జిరాక్స్ సర్వే పత్రాలతో ప్రాక్టీసు చేసేలా చూడాలని, అప్పుడే వారికి పూర్తి అవగాహన వస్తుందని మున్సిపల్ అధికారులకు ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి సూచిం చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ (లేక్స్) కె.శివకుమార్ నాయుడు, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పుంతలు తొక్కుతున్నపారిశ్రామిక రంగం

ముంబై: దేశంలోని పారిశ్రామిక రంగం నుండి ఆర్థిక వ్యవస్థకు గొప్ప వార్త అందింది. దేశ పారిశ్రామికోత్పత్తికి వెన్నెముకగా ఉన్న కోర్ సెక్టార్ ఆగస్టులో షాక్ నుంచి కోలుకుంది. సెప్టెంబర్‌లో 8 ప్రధాన రంగాల ఉత్పత్తి ఏడాది ప్రాతిపదికన 2% పెరిగింది. ఆగస్టులో 1.8 శాతం క్షీణత నమోదైంది. ఆగస్టులో తగ్గుదల భారత పరిశ్రమ, ఆర్థిక వ్యవస్థపై అనేక సందేహాలకు దారితీసింది. దాదాపు 41 నెలల తర్వాత తొలిసారి తగ్గింది. ఆగస్టు నెలతో పోల్చితే ప్రధాన రంగాల ఉత్పత్తి 2 శాతం పెరిగిందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి.సిమెంట్, రిఫైనరీ ఉత్పత్తులు, బొగ్గు, ఎరువులు, విద్యుత్, ఉక్కు ఉత్పత్తి సెప్టెంబర్ 2024లో సానుకూల వృద్ధిని నమోదు చేసిందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. బుధవారం పరిశ్రమ మరియు వాణిజ్య మంత్రిత్వ శాఖ ఎనిమిది ప్రధాన పరిశ్రమల సూచీ (ఐసిఐ)ని విడుదల చేసింది. ఇందులో సెప్టెంబర్‌లో దేశంలోని 8 ప్రధాన పరిశ్రమల ఉత్పత్తి గణాంకాలను పంచుకున్నారు. ఈ గణాంకాల ప్రకారం సెప్టెంబర్‌లో కోర్ సెక్టార్ 2% వృద్ధిని సాధించింది. ముఖ్యంగా రిఫైనరీ, సిమెంట్ రంగాల ఉత్పత్తిలో అత్యధిక వృద్ధి నమోదైంది. ఈ 8 పరిశ్రమలు పారిశ్రామిక ఉత్పత్తి సూచిక (ఎఎఖ)లో 40.27% ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.ఈ రంగం పనితీరు దేశ పారిశ్రామిక కార్యకలాపాలకు ఆర్థిక ఆరోగ్యానికి బేరోమీటర్‌గా పనిచేస్తుంది.ఇండెక్స్‌లో 2.63 శాతం వెయిటేజీని కలిగి ఉన్న ఎరువుల ఉత్పత్తి, గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 1.9 శాతం పెరిగింది. 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబరు వరకు దాని సంచిత సూచిక మునుపటి సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 1.7 శాతం పెరిగింది.సెప్టెంబరు 2024లో స్టీల్ ఉత్పత్తి 1.5 శాతం పెరిగింది.సిమెంట్ రంగానికి సంబంధించి, ఉత్పత్తి 7.1 శాతం పెరిగింది.బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్ మరియు విద్యుత్ ప్రధాన రంగాల వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబర్ మధ్యకాలంలో 4.2 శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది 8.2 శాతంగా ఉంది. ఎఐఎ ఎనిమిది ప్రధాన పరిశ్రమల ఉత్పత్తి సంయుక్త , వ్యక్తిగత పనితీరును కొలుస్తుంది. సిమెంట్, బొగ్గు, ముడి చమురు, విద్యుత్, ఎరువులు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు మరియు ఉక్కు. ఎనిమిది ప్రధాన పరిశ్రమలు పారిశ్రామిక ఉత్పత్తి సూచిక (ఎఎఖ)లో చేర్చబడిన వస్తువుల బరువులో 40.27 శాతం కలిగి ఉంటాయి. మొత్తం పారిశ్రామిక వృద్ధిని కొలిచే పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపి)కి ఎనిమిది ప్రధాన రంగాలు 40.27 శాతం సహకారం అందిస్తున్నాయి.

ప్రథమార్థంలో 4.2 శాతం వృద్ధి

మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, జూన్ 2024లో ఎనిమిది ప్రధాన పరిశ్రమల సూచీ తుది వృద్ధి రేటు 5.0 శాతంగా ఉంది. ఇది కాకుండా, 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు సంచిత వృద్ధి రేటు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 4.2 శాతం ఎక్కువ.

బొగ్గు ఉత్పత్తి 2.6 శాతం పెరుగుదల

2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో బొగ్గు ఉత్పత్తి 2.6 శాతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు తొలి త్రైమాసికంలో గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే క్యుములేటివ్ ఇండెక్స్ 5.9 శాతం పెరిగింది. 8 కోర్ ఇండెక్స్‌లో బొగ్గు ఉత్పత్తి బరువు 10.33 శాతం.

ముడి చమురు ఉత్పత్తి తగ్గుదల

సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో ఉత్పత్తిలో 3.9 శాతం క్షీణత ఉంది. 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు సంచిత ఇండెక్స్ మునుపటి సంవత్సరంతో పోలిస్తే 2.1 శాతం క్షీణించింది. ఐసీఐలో ముడి చమురు ఉత్పత్తి బరువు 8.98 శాతం.

సహజ వాయువు తగ్గింపు

సహజవాయువు ఉత్పత్తి సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 1.3 శాతం తగ్గింది. అయితే, 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు దాని సంచిత సూచిక గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2.0 శాతం పెరిగింది. ఇండెక్స్‌లో దీని బరువు 6.88 శాతం.

పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తులు

పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తి సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 5.8 శాతం పెరిగింది.గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబరు మధ్య కాలంలో దీని సంచిత ఇండెక్స్ కూడా 2.3 శాతం పెరిగింది. ఇండెక్స్‌లో దీని బరువు 28.04 శాతం.

ఎరువుల ఉత్పత్తిలో పెరుగుదల

సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో ఎరువుల ఉత్పత్తి 1.9 శాతం పెరిగింది. దీనితో పాటు, గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు దాని సంచిత సూచిక 1.7 శాతం పెరిగింది. ఇండెక్స్‌లో దీని బరువు 2.63 శాతం.

ఉక్కు ఉత్పత్తి

ఎఐఎలో 17.92 శాతం బరువు కలిగిన ఉక్కు ఉత్పత్తి సెప్టెంబర్ 2023తో పోలిస్తే 1.5 శాతం పెరిగింది. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు, 2024-25, దాని సంచిత ఇండెక్స్ కూడా గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 6.1 శాతం పెరిగింది.

అగ్రగామిగా సిమెంట్ రంగం

సిమెంట్ రంగం ఎఐఎలో అగ్రగామిగా నిరూపించబడింది. 5.37 శాతం బరువు కలిగిన ఈ రంగం సెప్టెంబర్ 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 7.1 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2024-25 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు దాని సంచిత సూచిక 1.6 శాతం పెరిగింది.

విద్యుత్ ఉత్పత్తి

ఇండెక్స్‌లో 19.85 శాతం వెయిటేజీని కలిగి ఉన్న విద్యుత్ రంగం ఉత్పత్తి సెప్టెంబర్, 2023తో పోలిస్తే 2024 సెప్టెంబర్‌లో 0.5 శాతం తగ్గింది.ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు, 2024-25, దాని సంచిత కూడా గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 5.9 శాతం క్షీణించింది.

## మాకు అవకాశం ఇవ్వడంలేదు

కరీంనగర్: కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన బీసీ కమిషన్ సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. 42 శాతం రిజర్వేషన్ కి కెసిఆర్ 2014లో జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్ ఉండాలని కోరారు. బాధాకరం ఏంటంటే కోర్టు నిన్న ఈ కమిషన్ కి ఎలాంటి వ్యాలిడిటేషన్ లేదని తెలిపిన కూడా కమిషన్ మీదున్న గౌరవంతో ప్రజాప్రతినిధులుగా ఇక్కడికి రావడం జరిగింది. కానీ ఇక్కడికి వచ్చిన తర్వాత కమిషన్ కనీసం మాకు సహాయ సహకారాలు ఇవ్వలేరు కాంగ్రెస్ పార్టీ కమిషన్ లాగా వ్యవహరించారు జిల్లాలో కేవలం బీఆర్ఎస్ పార్టీ రెప్రజెంటేజషన్ మాత్రమే ఉందని అన్నారు. బీసీ కమిషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వంలో కనీసం వాళ్ళ నాయకులు రాకపోవడం చాలా బాధాకరం వచ్చిన ఇద్దరు బీఆర్ఎస్ ప్రజాప్రతి నిధులైనటువంటి మమ్మల్ని మాట్లాడనియ్యకపోవడం చాలా దారుణం. నిజం చెప్పాలంటే మేము 42% రిజర్వేషన్ కు సంపూర్ణ మద్దతిస్తున్నాం ఈ యొక్క బీసీ కమిషన్ కు మా పార్టీతో కలిసి పోరాడుతామం. గడిచిన పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ కమిషన్ కోసం 45 వేల కోట్లు ఖర్చు చేసారు. బీఆర్ఎస్ ప్రభుత్వాని కంటే ముందున్న ప్రభుత్వాలు ఏవి కూడా బీసీ కమిషన్ మీద ఖర్చు చేయలేరని అన్నారు

## బీసీల లెక్క తేల్చేందుకే సర్వే.

కరీంనగర్: రాష్ట్ర జనాభాలో బీసీల లెక్క తేల్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి, సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తుందని బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేసే విషయమై వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో బహిరంగ విచారణ చేపట్టారు.బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మితో కలిసి నాలుగు జిల్లాల నుంచి తరలివచ్చిన బీసీ సంఘాల నాయకులు, కులస్తుల అభిప్రాయాలు తెలుసుకొని విజ్ఞప్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడారు. తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. రాజకీయంగా వెనుకబడి ఉన్నామని.. మా పిల్లలకు ఉన్నత చదువులు చెప్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తాము వెనుకబడ్డామని.. వేరే కులంలో చేర్చాలని విన్నవించారు.బీసీ మహిళా రిజర్వేషన్లు కూడా కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా నాలుగు జిల్లాల వారీగా వచ్చిన అర్జీలను స్వీకరించారు. తమకు వచ్చిన అర్జీలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని సభ్యులు పేర్కొన్నారు.ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు..అర్జీలు అందించేందుకు వచ్చిన కుల సంఘాల నాయకులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా హెల్ప్ డెస్క్ , రిజిస్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, పెద్దపల్లి కలెక్టర్ శ్రీ కోయ హర్ష, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కవితకు జాగృతి చిక్కు..

హైదరాబాద్: : భారత్ జాగృతి? బతుకమ్మ పండుగ నేపథ్యంలో ఏర్పడి.. తర్వాత కాలంలో ఉద్యమం దిశగా సాగిన వ్యవస్థ. కేసీఆర్ కుమార్తె కవిత ఆధ్వర్యంలో ఆరంభంలో బాగానే నడిచినా.. క్రమేపీ జాగృతి కార్యకలాపాల వేగం తగ్గిందనే చెప్పాలి. ఢిల్లీ లిక్కర్ కేసులో.. కవిత పేరు చేర్చిన నాటి నుంచి తెలంగాణలో ఈ మాటే దాదాపు కనుమరుగు అయ్యిందనే ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం జాగృతి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందట.భారతీయ రాష్ట్ర సమితి అనుబంధ సంస్థగా పేరు తెచ్చుకున్న భారత్ జాగృతిని కేసీఆర్ కుమార్తె కవిత ప్రారంభించారు. తెలంగాణ ప్రాంతానికి అత్యంత కీలకమైన బతుకమ్మ పండుగ నిర్వహణ కోసం ప్రారంభమైన జాగృతి.. తర్వాత కాలంలో అనేక సభలూ.. సమావేశాలు నిర్వహించింది. జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలిగా కవిత ఉండి.. అన్నీ తానై నడిపించారు. ఇక్కడవరకూ ఓకే.. కానీ.. ఇటీవల కాలంలో ఆమె జైలుపాలు కావటంతో.. జాగృతి భవితవ్యం ఏంటని చర్చ జోరుగా సాగిందట.భారత్ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత? రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ జాగృతి కమిటీలను మార్చి 10న రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామని ఆమె ప్రకటించారు కూడా. జాగృతి కమిటీలు రద్దు చేసి.. సుమారు ఏడు నెలలు దాటినా? నూతన కమిటీలపై ఆమె దృష్టి సారించడం లేదనే వార్తలు గుప్పుమంటున్నాయి. ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టైన కవిత.. చాలాకాలం జైలు జీవితాన్ని గడిపారు. ఒకానొక సమయంలో ఆమెకు బెయిల్ కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఓ వైపు తెలంగాణలో అధికారం కోల్పోవటం, మరోవైపు కుమార్తె జైలు పాలవటంతో కేసీఆర్.. ఉక్కిరిబిక్కిరి అయ్యారు. దేశరాజకీయాల్లోనూ చక్రం తిప్పుతానని శపథం చేసిన కేసీఆర్? ప్రస్తుతం ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారు. ఈ నేపథ్యంలో కొత్త కమిటీల మాటెలా ఉన్నా.. జాగృతి ఉంటుందా లేదా అనే అనుమానాలు తెరపైకి వస్తున్నాయి. 2006 ఆగస్టులో భారత్ జాగృతిని కవిత ఏర్పాటు చేశారు.



తర్వాత ఏడాది అంటే 2007 నవంబర్ నుంచి జాగృతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభ మ్యాయి. బతుకమ్మ పండుగను అన్ని తామై జాగృతి సభ్యులు ముందుం డి నడిపించారనే వాదన ఉంది.2014లో ఃఖీూ అధికారంలోకి వచ్చిన తరువాత పదేళ్లపాటు తిరుగులేని ఆధిపత్యాన్ని? జాగృతి కొనసాగిం చింది. జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కమిటీలను పెద్ద ఎత్తున్న ఏర్పాటు చేసి తమ పరిధిని పెంచుకోవటంపై కవిత దృష్టి సారించారు. ఏమైందో? ఏమో?.ఃఖీూ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత జాగృతి కమిటీలు రద్దు చేశారు కవిత. ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్‌పై విడుదల అయిన కవిత.. జాగృతి నూతన కమిటీలపైన దృష్టి సారిస్తారని అందరూ భావించారు. తీరా చూస్తే.. ఆమె పూర్తిస్థాయి విశ్రాంతికే పరిమితం అయ్యారట. నూతన కమిటీల ఊసే లేకపోవటంతో.. జాగృతి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. జాగృతి కమిటీల్లో ఉన్నవారు.. ఎటూ తేల్చుకోలేక పోతున్నారట. కమిటీలు రద్దు అయ్యి నెలలు గడుస్తున్నా.. నూతన కమిటీలపై దృష్టి పెట్టకపోవడం, ఎవరికీ ఆమె అందుబాటులోకి రాకపోవడంపై.. గతంలో జాగృతి కమిటీలో ఉన్నవారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారట. భారత్ జాగృతి.. నూతన కమిటీలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని చర్చ.. తెలంగాణ వ్యాప్తంగా సాగుతోందట. గతంలో యాక్టివ్‌గా ఉండి అన్నీ తానై నడిపించిన కవిత.. కేసులో ఇరుక్కోవటంతో సమయం లేక ఆ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారట. ఆమె బయటకు వచ్చాక.. మళ్లీ భారత్ జాగృతిపై దృష్టి సారిస్తారని అంతా భావించారు. కానీ.. కవిత మాత్రం తాను విశ్రాంతి తీసుకుంటానని ప్రకటించటంతో ఓ రకంగా జాగృతి సభ్యులు తీవ్ర నిరాశ వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. నవంబర్ నెలలో జాగృతి కార్యకలాపాలపై దృష్టి సారిస్తారనే వార్తలూ వినిపిస్తున్నాయి. పార్టీ అధికారం కోల్పోయింది కాబట్టి.. నూతన కమిటీల ఏర్పాటులో జాప్యం జరుగుతుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉద్యమ సమయంలో ఏర్పాటు చేశారు కాబట్టి.. అధికారం కోల్పోగానే ఎలా రద్దు చేస్తారని.. అందులోని సభ్యులే చర్చించుకుంటున్నారట. అసలు జాగృతి కమిటీలు రద్దు ఎందుకు చేసుకోవాల్సి వచ్చిందని పొలిటికల్ సర్కిల్లో టాక్ వినిపిస్తుంది. జాగృతి రన్ అవుతున్న సమయంలోనే పెద్ద మొత్తంలో జాగృతి ఫండ్ వసూల్ చేశారని ఆరోపణలున్నాయి. అంత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి వాటిని ఎటువైపు మళ్లించారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయట. కమిటీల ఏర్పాటు మాటెలా ఉన్నా.. వసూలైన ఎమౌంట్‌కు లెక్కాపత్రాల సంగతేంటని కొందరు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్‌పై విడుదలైన కవిత? కొన్ని రోజుల నుంచి పూర్తి స్థాయి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆమె దీపావళి పండుగ తర్వాత యాక్టివ్ అవుతారని ఆమె వర్గీయులు చెబుతున్నారట. కొత్త కమిటీల ఏర్పాటుతో పాటు పాత ఫండింగ్ విషయంలో తలెత్తిన ప్రశ్నలకు కవిత ఏ విధంగా సమాధానం చెబుతారో చూడాలి.

## ఢిల్లీలో 69% కుటుంబాలపై కాలుష్య ప్రభావం..

హైదరాబాద్ : ఢిల్లీలో కాలుష్యం తీవ్ర రూపం దాలుస్తోంది. నగరంలోని 69% కుటుంబాల్లోని ఎవరో ఒకరు కాలుష్య సంబంధిత ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు పొల్యూషన్ సర్వేలో తేలింది. కాలుష్య స్థాయులు పెరగడం వల్ల కళ్లలో మంట, శ్వాసలో ఇబ్బందులు వస్తున్నట్లు వెల్లడైంది. దీపావళి రోజు రాత్రి ఢిల్లీతో పాటు NCR లోని పలు ప్రాంతాల్లో AQI 999కి చేరుకుంది. అటు యమునా నదిలో సైతం కాలుష్యం వల్ల భారీ స్థాయిలో నురగలు ఏర్పడ్డాయి.

# గులాబీ నేతలకు రివర్స్ పంచ్..

హైదరాబాద్: అయ్యా నేతలారా.. మీ రాక కోసం మేము వెయిటింగ్. మీకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. మీరందరూ రండి.. ఒక్కరోజు మాతోపాటు కలిసి ఉండండి. మీకోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశాం. మీరందరూ తికమక చెందకుండా.. మీకు బస ఏర్పాటు చేసిన గదుల వద్ద మీ చిత్రాలను ఉంచాం. ఇక రండి.. ఒక్కరోజు మాతోపాటు ఉండండి. ఈ మాటలు అంటున్నది ఎవరో కాదు మూసీ పరివాహక ప్రజలు. ఎవరిని ఉద్దేశించో తెలుసా.. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, బిజెపి నేత ఈటెలలనే. మూసీ పునరుజ్జీవం కోసం తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేసుకున్న విషయం తెలిసిందే. సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో.. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎటువంటి అన్యాయం జరగకుండా, మూసీ నది ప్రక్షాళన పేరుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు ఇప్పటికే సర్వే బృందాలు సర్వే చేయగా, నిరంతరం అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు నిర్వహిస్తూ, మూసీ పునరుజ్జీవానికి కట్టుబడి ముందడుగు వేస్తున్నారు.మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ప్రభుత్వం తరఫున తప్పనిసరిగా డబుల్ బెడ్ రూములు అందజేస్తామని ఇటీవల సీఎం ప్రకటించారు. అంతేకాదు చాలావరకు మూసీ పరివాహక ప్రజలు స్వచ్ఛందంగా తమ ఇళ్ల ను ఖాళీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వం కేటాయిస్తున్న డబుల్ బెడ్ రూమ్ గృహాలలోకి వెళ్లేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే మూసీ పునరుజ్జీవం పై బీఆర్ఎస్ విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. మూసీ నది పేరుతో అవినీతికి పాల్పడేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఇటీవల మాజీ మంత్రి కేటీఆర్ సైతం విమర్శించారు. మూసీ పునరుజ్జీవంలో వెనకడుగేసే ప్రసక్తే లేదని, పరివాహక ప్రాంత ప్రజలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, రాత్రి 7 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు భారీ మార్కెట్ నిర్వహించేలా కూడా ప్రభుత్వం ప్రణాళిక



సిద్ధం చేస్తుందని సీఎం అన్నారు. అంతేకాదు తాను మూసీ ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు, కేటీఆర్, హరీష్ పాల్గొనాలని, అప్పుడే స్థానిక ప్రజలను మూసీ అభివృద్ధిపై అడుగుదామంటూ సవాల్ విసిరారు.ఇలా మూసీ పునరుజ్జీవం కేంద్రంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య విమర్శల పర్వం సాగుతుండగా, మూసీ పరివాహ ప్రజల పేరుతో ఒక ప్రకటన విడుదలైంది. అయ్యా కేసీఆర్, కేటీఆర్, ఈటెల రాజేందర్ గార్లూ.. ఒక్కరోజు మాతో కలిసి మూసీ ఒడ్డున ఉండి చూడండి..మా బాధలు మీకు తెలుస్తాయి.. మీ కోసం ప్రత్యేక బస కూడా ఏర్పాటు చేశాం.. అంటూ మూసారాంబాగ్ మూసీ పరి వాహక ప్రాంతంలో ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశారు. ఇక్కడి కంపు మీకు తెలుస్తుంది. మీరు వచ్చేందుకు సిద్ధమే కదా అంటూ అక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అక్కడి ప్రజలు, కాంగ్రెస్ నాయకులు. వీరి కోసం చేసిన బస ఏర్పాట్ల వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆ వీడియోలో ఓ మంచం, ఒక బబుల్, అక్కడే బాత్ రూమ్స్, ఇలా ఏర్పాట్లు చేసినట్లుగా ఉంది. మాకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు కేటాయిస్తే స్వచ్ఛందంగా ఇక్కడ ఇళ్లను ఖాళీ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అలాంటప్పుడు దీనిపై రాజకీయం ఎందుకంటూ వారు ప్రశ్నించడం గమనార్హం.మరి మూసీ పరివాహక ప్రజల పిలుపుకు కేసిఆర్, కేటీఆర్, ఈటెల రాజేందర్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# తెలంగాణలో మయోనైజ్ బ్యాన్

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రజల ఆరోగ్యానికి ముప్పు తెస్తున్న మయోనైజ్‌ను రాష్ట్రంలో నిషేధిస్తూ తెలంగాణ వైద్యారోగ్య శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేయనున్నారు. రాష్ట్రంలో పలు హోటళ్లు, ఫుడ్‌స్టాళ్లలో తరచూ ఎంక్వైరీలను చేయాలని సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా మంత్రి కీలక సూచనలు చేశారు.రాష్ట్రంలో నూతనంగా 3 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు, 5 మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని దామోదర రాజనర్సింహా ఆదేశించారు. కల్తీ ఆహారపదార్థాల్ని తీసుకొని పలువురు తీవ్ర అనారోగ్యం పాలవుతోన్న ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లుగా తెలుస్తోంది. సాధారణంగా ఈ మయోనైజ్‌ను ఎక్కువగా మండి బిర్యానీ, కబాబ్‌లు, పిజ్జాలు, బర్గర్లు, శాండ్‌విచ్‌లు, ఇతరత్రా ఆహార పదార్థాల్లో చెట్నీలా వేసుకుని తింటున్నారని, చాలా చోట్ల దీనిలో కల్తీ జరుగుతోందని ఆయన వివరించారు. గుడ్డులోని పచ్చసొన, నిమ్మరసం, నూనె, ఉప్పుతో తయారు చేస్తారని, ఇది ఉడికించని పదార్థం కావడం వలన హానికర బ్యాక్టీరియా త్వరగా అభివృద్ధి చెందుతుందని అధికారులు తెలిపారు.హైదరాబాద్ బంజారాహిల్స్ నందినగర్, సింగాడకుంట బస్తీ, గౌరిశంకర్‌కాలనీలలో గత శుక్రవారం జరిగిన సంతలో 'దిల్లీ హాట్ మోమోస్' దుకాణంలో విక్రయించిన నాన్‌వెజ్‌మోమోస్, వాటితో పాటు ఇచ్చిన మయోనైజ్, చట్నీని బస్తీకి చెందిన రేష్మబేగం అనే మహిళ, ఆమె పిల్లలు రుమ్షా, రఫియాలు తిన్నారు. అదేరోజు రాత్రి ముగ్గురికీ విరోచనాలు, వాంతులు అయ్యాయి. పిల్లలిద్దరినీ హాస్పిటల్లో చేర్చగా తల్లి ఇంట్లోనే ఉంది. రేష్మబేగం (31) ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్ హాస్పిటల్కు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మరణించింది. గతంలో అల్వాల్‌లోని గ్రిల్ హౌజ్ హోటల్‌లో నాసిరకమైన మయోనైజ్‌ను తిన్న కొందరు యువకులు ఇటీవల హాస్పిటల్ పాలయ్యారు. ఈ కేసులో పోలీసులు ఇవాళ మోమోస్ విక్రయించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఇటీవల జరిగిన ఘటనలతో బల్దియా ఆహార కల్తీ నియంత్రణ విభాగం అప్రమత్తమైంది. ఎన్నిసార్లు చెప్పినప్పటికీ హోటళ్లు తీరు మారట్లేదంటూ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ మేరకు ఆ పదార్థాన్ని నిషేధించేందుకు అనుమతి కోరింది.

ఓ మహిళ మోమోస్ తిని మరణించిందంటే బయట భోజనం ఎంత ప్రమాదకరమో అర్థమవుతుంది. మృతి చెందిన మహిళతో పాటు అదే దుకాణంలో మోమోస్ కొని తిన్న మరో 50 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మృతి చెందిన మహిళతో పాటు ఆమె ఇద్దరు కుమార్తెలు కూడా మోమోస్ తిని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు మోమోస్ విక్రయదారుడిని అదుపులోకి తీసుకున్నారు. సరే, ఇప్పుడు మోమోస్ ఒకరిని ఎలా చంపగలవు అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ రోజు ఈ వార్తలో దీని గురించి వివరంగా తెలుసుకుందాం.మోమోస్‌ను తయారు చేయడానికి శుభ్రమైన, మంచి పదార్థాలను ఉపయోగించకపోతే ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం పెరుగుతుంది. ఇది కాకుండా, కలుషితమైన నీరు, కుళ్ళిన మాంసం లేదా చెడిపోయిన కూరగాయలను మోమోస్ తయారీలో ఉపయోగించినట్లయితే, వినియోగదారుడు సెప్టిక్ షాక్‌కు గురవుతారు. ఈ పరిస్థితిలో సాల్మోనెల్లా లేదా ఇ.కోలి బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇది ప్రాణాంతకం కావచ్చు.మోమోస్ తయారీలో సరైన పదార్థాలను ఉపయోగించినప్పటికీ, సరిగ్గా ఉడికించకపోయినా, అది ప్రాణాంతకంగా మారవచ్చు. నిజానికి, సాధారణంగా మోమోస్‌లో నింపడానికి ఉపయోగించే పచ్చి లేదా తక్కువగా ఉడికించిన మాంసం ఆరోగ్యానికి ప్రమాదకరం. అటువంటి పరిస్థితిలో, మోమోస్ సరిగ్గా ఉడకకపోతే, వాటిని తినే వ్యక్తి గ్యాస్ట్రోఎంటెరిటిస్ బారిన పడతాడు. దీని కారణంగా, శరీరంలో ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందుతుంది. రోగి వాంతులు, విరేచనాలు, తీవ్రమైన నొప్పితో బాధపడవచ్చు. సకాలంలో చికిత్స అందకపోతే, మోమోస్ తినే వ్యక్తి చనిపోవచ్చు. ఇది కాకుండా, మోమోస్ తయారీలో ఉపయోగించే మసాలా దినుసులు కల్తీ అయితే, అది మోమోస్ తినే వ్యక్తి మరణానికి కూడా దారి తీస్తుంది. అతను చనిపోకపోయినా, అతను తీవ్ర అనారోగ్యానికి గురవుతాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers**, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**